VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : శుక్రవారం, 28.08.2026

సంపుటి : 09 సంచిక : 80 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com




## మిర్ ఆలం చెరువుకు సర్కారు కొత్త హంగులు





- ఫ్యామిలీ టూరిస్టు హబ్ గా డెవలప్‌మెంట్
- అకస్మికంగా పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశం
- సస్పెన్షన్ బ్రిడ్జి, వాటర్ స్పోర్ట్స్, ఐలాండ్ల అభివృద్ధికి ప్రణాళికలు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**

చారిత్రక ప్రాధాన్యం కలిగిన మిర్ ఆలం చెరువుకు తెలంగాణ ప్రభుత్వం కొత్త రూపు, సరి కొత్త హంగులు ఇవ్వాలని యోచన చేస్తోంది. కుటుంబ సమేతంగా వచ్చి రోజంతా ప్రకృతి, వినోదం, విశ్రాంతిని ఆస్వాదించేలా దీనిని ప్రముఖ పర్యాటక, వినోద కేంద్రంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. మిర్ ఆలం చెరువును ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గురువారం అకస్మికంగా పరిశీలించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. చెరువు చుట్టూ జరుగుతున్న పనులు, మిర్ ఆలం చెరువుపై నిర్మిస్తున్న ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి పనులను సీఎం పరిశీలించారు. అధికారులు ఫొటో ప్రదర్శన ద్వారా పనుల పురోగతిని సీఎంకు వివరించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మిర్ ఆలం ట్యాంక్ అభివృద్ధి పనులు సాగుతున్నాయి. చెరువు పునరుజ్జీవనం, చెరువు పరిసర ప్రాంతాలు, అందులోని ఐలాండ్ల అభివృద్ధి, చెరువుపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం.. ఈ మూడు ప్రధాన అంశాలపై సమగ్ర ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. అయితే, మిర్ ఆలం చెరువులోకి మురుగు నీరు చేరకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను సందర్శన సందర్భంగా ఆదేశించారు. చెరువు నుంచి మూసీ నదిలోకి వరద నీరు సాఫీగా వెళ్లేలా నాలాలను విస్తరించాలని సూచించారు. చెరువు పునరుజ్జీవనంతో పాటు నీటి నాణ్యతను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు.

▶ మిగతా 2లో



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**
అనారోగ్యంతో హై టెక్ సిటీ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి ,ఎంపీ వేం నరేందర్ రెడ్డి.

## రాష్ట్ర ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

- మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**



రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఈ పవిత్రమైన రోజున ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.తెలంగాణ ఆడబి డ్డల సంక్షేమం, భద్రత, సాధికారతకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.రాఖీ పౌర్ణమి పండుగను రాష్ట్ర ప్రజలందరూ సోదర భావంతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని కోరుకున్నారు.

## ప్రతి ఇంటిలో మొక్కలు పెంచే సంస్కృతిని ప్రోత్సహించాలి

- 20వ గ్రాండ్ నర్సరీ మేళాను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- హరిత వాతావరణం ప్రోత్సహించడంలో అందరం భాగస్వాములు కావాలి: మంత్రి తుమ్మల
- ఐదు రోజుల పాటు ఆల్ ఇండియా హార్టికల్చర్ & అగ్రికల్చర్ షో

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**




ప్రతి ఇంటిలో మొక్కలు పెంచే సంస్కృతిని ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

## విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసి, విద్యాసంస్థల భూములను రియల్ ఎస్టేట్ మాఫియాకు ధారాదత్తం చేసే కుట్ర చేస్తోంది కాంగ్రెస్ సర్కార్

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఫైర్**

- తార్నాక నివాసంలో అక్రమ గృహనిర్బంధంపై ఘాటుగా స్పందించిన ఎన్. రాంచందర్ రావు .
- జీవో 97తో పాలిటెక్నిక్ కళాశాలలను మూసివేసి, ప్రైమ్ ల్యాండ్స్‌ను కొల్లగొట్టే స్కెచ్.
- యూనివర్సిటీలకు ఇచ్చిన రూ. 1,000 కోట్ల హామీ గాల్లో దీపం — ఉపాధ్యాయులకు జీతాలు, పెన్షన్లు ఇవ్వలేని దివాలా ప్రభుత్వం.
- ఎన్డీయే రాష్ట్రాల్లో డ్రామాలు ఆపేసి..



ముందు తెలంగాణకు వచ్చి రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పండి: రాహుల్ గాంధీకి సవాల్.

2

- పీడీ యాక్టులు పెట్టినా, జైల్లో వేసినా విద్యావ్యవస్థ పరిరక్షణ కోసం పోరాటం ఆగదు.

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**

## రాష్ట్ర ప్రజలకు, అక్కచెల్లెళ్ళలకు రాఖీ పౌర్ణమి పండుగ శుభాకాంక్షలు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**

రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అక్కచెల్లెళ్ళలకు శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకైన ఈ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఇంట్లో సుఖ సంతోషాలు, ఆరోగ్యం వెల్లివిరియాలని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే బృహత్ సంకల్పంలో భాగంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని సీఎం తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలు, ముందస్తు అరెస్టులపై బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ తీవ్ర ఆగ్రహం

- తెలంగాణలో నడుస్తోంది ప్రజాస్వామ్య ప్రభుత్వమా లేక అరాచక పాలనా? : తూళ్ల వీరేందర్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు ప్రజాస్వామ్య వ్యవస్థకే గొడ్డలిపెట్టుగా మారిందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తూళ్ల వీరేందర్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.




## తెలంగాణలో భారీగా ఆధునిక ధాన్య సైలోలు

- నిర్మాణం నుంచి నిర్వహణ వరకు మహిళా స్వయం సహాయక సంఘాలకు కీలక భాగస్వామ్యం
- అదనంగా 5 నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల శాస్త్రీయ నిల్వ సామర్థ్యం లక్ష్యం
- పెరుగుతున్న వరి ఉత్పత్తి, ధాన్యం సేకరణకు అనుగుణంగా శాశ్వత నిల్వ వ్యవస్థ
- ఆటోమేటెడ్ హ్యాండ్లింగ్ నుంచి డిజిటల్ మానిటరింగ్ వరకు అత్యాధునిక సాంకేతికత
- బియ్యం మిల్లర్ల నుంచి బకాయిల వసూలుకు పటిష్ట కార్యాచరణ



- జీఈఎం, తెలంగాణ ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా పారదర్శకంగా ధాన్యం వేలం

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 27:**

3

## పాలిటెక్నిక్ విద్యార్థుల శాంతియుత నిరసనలకు బీజేపీ మద్దతు

- బీజేపీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ప్రకటన.

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**




## నేపాల్ వరదల నేపథ్యంలో తెలంగాణ ప్రజల భద్రతకు ప్రత్యేక చర్యలు

- నేపాల్‌లో చిక్కుకున్న 23 మంది తెలంగాణ వాసులను ప్రాథమికంగా గుర్తించాం
- వారి వివరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపించాం




## తెలంగాణ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

- మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా అక్కా చెల్లెళ్లకు, అన్న దమ్ములకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమి అన్నా చెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగం, నమ్మకానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. రాఖీ కేవలం ఒక దారం కాదని, కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే పవిత్రమైన అనుబంధానికి ప్రతీక అని అన్నారు.అక్కాచెల్లెళ్ల గౌరవం, భద్రత, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో స్వావలంబన సాధించి, ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.ఈ రాఖీ పౌర్ణమి ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం, సోదరభావం నింపాలని, అన్నాచెల్లెళ్ల అనుబంధం చిరకాలం వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.



## దేవదుర్గ గని నుంచి విరివిగా బంగారం, రాగి తీసి దేశ సంపదను పెంచుదాం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపు
- దేవదుర్గ లో కాపర్, గోల్డ్ మైనింగ్ అన్వేషణ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించిన డిప్యూటీ సీఎం
- దేవదుర్గ లో సైట్ క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని సింగరేణి అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం




## NH - 65 హైదరాబాద్ - విజయవాడ రహదారి 17 బ్లాక్ స్పాట్స్ ఫ్లై ఓవర్లు అతి త్వరలో పూర్తి చేయాలి

- చిట్యాల ఫ్లై ఓవర్ ఈ దసరా నాటికి పూర్తి చేయాలి
- మిగతావి డిసెంబర్ చివరి నాటికి అందుబాటులోకి తేవాలి..సంక్రాంతికి వాహనాల రాకపోకలు సాగాలి



# కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలు, ముందస్తు అరెస్టులపై బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**
రాష్ట్రంలో ప్రస్తుతం నడుస్తోంది ప్రజాస్వామ్య ప్రభుత్వమా లేక అరాచక ప్రభుత్వమా అర్థం కావడం లేదని ఆయన విమర్శించారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత తొమ్మిదిన్నరేళ్ల పాటు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై ప్రశ్నించిన ప్రతిపక్షాల గొంతు నొక్కి అప్రజాస్వామికంగా వ్యవహరించిందని, అందుకే ప్రజలు ఆ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించారని వీరేందర్ గౌడ్ గుర్తుచేశారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తమను హౌస్ అరెస్టులు చేసినప్పుడల్లా ఇది అప్రజాస్వామ్యమని, పోలీసులపై విరుచుకుపడి ప్రశ్నించిన రేవంత్ రెడ్డి .. నేడు ముఖ్యమంత్రి పదవిలోకి రాగానే అదే తరహా అరాచక విధానాలను పునరావృతం చేయడం అత్యంత శోచనీయమన్నారు. నాడు దేన్నైతే తీవ్రంగా వ్యతిరేకించారో, నేడు అధికారంలోకి రాగానే అదే నిరంకుశత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జీవో నంబర్ 97తో పాటు ఇతర సమస్యలపై పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపేందుకు బయలుదేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. ఎన్.గౌతంరావు గారితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా ముందస్తు హౌస్ అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గతంలో శాంతియుత ధర్నాకు సైతం అనుమతి నిరాకరించారని, పార్టీ కార్యాలయంలో కార్యక్రమం చేపడితే వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులు తమ గోడును వెళ్లబోసుకున్నారని తెలిపారు. విద్యార్థులు చేసిన తప్పేమిటని, ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకుండా నిర్బంధాలకు ఎందుకు పాల్పడుతోందని ప్రశ్నించారు.పోలీస్ యంత్రాంగం రాజ్యాంగబద్ధంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలే తప్ప అధికార కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారకూడదని వీరేందర్ గౌడ్ హితవు పలికారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలని డీజీపీ గారికి విజ్ఞప్తి చేశారు. అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అణచివేయలేరని, విద్యార్థుల సమస్యలు, పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాలపై బీజేపీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# దేవదుర్గ గని నుంచి విరివిగా బంగారం, రాగి తీసి దేశ సంపదను పెంచుదాం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపు
- దేవదుర్గ లో కాపర్, గోల్డ్ మైనింగ్ అన్వేషణ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించిన డిప్యూటీ సీఎం
- దేవదుర్గ లో సైట్ క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని సింగరేణి అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం
- స్థానికుల సహకారంతో త్వరితగతిన ఖనిజ అన్వేషణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి.

**రాయచూరు జిల్లా వెలుతురు ఆగస్టు 27:**
కర్ణాటకలోని దేవదుర్గ గని నుంచి పెద్ద ఎత్తున బంగారం, రాగి ఖనిజాలను వెలికితీసి దేశ సంపదను పెంపొందించడానికి మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రాయచూరు జిల్లా, దేవదుర్గ తాలూకా లింగదహళ్ళి గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కాపర్, గోల్డ్ మైనింగ్ అన్వేషణ కార్యక్రమాన్ని అధికారికంగా డిప్యూటీ సీఎం ప్రారంభించారు అనంతరం ఖనిజ అన్వేష ప్రదేశాలను ఆయన క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. దాదాపు 136 సంవత్సరాల సుదీర్ఘ మైనింగ్ అనుభవం ఉన్న సింగరేణి కాలరీస్ సంస్థ, కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన టెండర్లలో దేవదుర్గ్ బ్లాక్ ఎక్స్‌ప్లోరేషన్ (అన్వేషణ) హక్కులను దక్కించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం ఆయన మాట్లాడుతూ, అన్వేషణ పనులను సింగరేణి సంస్థ త్వరలోనే వేగవంతం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు విజయవంతమై ఇక్కడ బంగారం, రాగి విరివిగా లభిస్తే ప్రాంతీయంగా నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి లభించడమే కాకుండా ఈ ప్రాంతం శీఘ్రగతిన అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పనుల పర్యవేక్షణ కోసం అధికారులు ఇక్కడే ఉండేలా సింగరేణి ఆధ్వర్యంలో త్వరలోనే ఒక సైట్ ఆఫీస్‌ను, అలాగే రాకపోకల సౌకర్యార్థం హెలిప్యాడ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. స్థానిక రెవెన్యూ అధికారులు స్థలాన్ని కేటాయించిన వెంటనే ఈ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. అలాగే, కృష్ణానదికి ఇరువైపులా ఉన్న తెలుగు, కర్ణాటక ప్రజల మధ్య విడదీయరాని చారిత్రక, సాంస్కృతిక బంధం ఉందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఒకప్పుడు ఈ ప్రాంతం హైదరాబాద్ రాష్ట్రంలోనే భాగమైనందున మన మూలాలు ఒక్కటేనని గుర్తుచేశారు., స్థానిక ప్రజల అండదండలతో ఈ ప్రాజెక్టును త్వరలోనే విజయవంతంగా పూర్తి చేసి దేశ సంపదను పెంచడానికి ఉపయోగపడదామని పిలుపునిచ్చారు. ఈ అన్వేషణ రెండు రాష్ట్రాల పురోగతికి, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఎంతగానో దోహదపడుతుందని ఆకాంక్షించారు. దేవదుర్గ ప్రాంతంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని సింగరేణి సిఎండి డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి అన్నారు. ఈ ప్రాంతంలో గతంలో సిఐగా పని చేసిన పని చేశానని ప్రస్తుతం సింగరేణి సంస్థ చైర్మన్ డైరెక్టర్ గా ఇక్కడ బంగారం రాగి కనీసం పనులను స్థానికుల సమక్షంలో ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు ఈ పరమానంద స్వామి గుట్ట పరమానంద స్వామి ఆశీస్సులతో ఇక్కడ బంగారు నిక్షేపాలు లభించాలని స్థానికులకు ఉపాధి అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు

**రాయచూర్ లో బంగారం, రాగి ఖనిజ బ్లాకును పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

లింగదహళ్ళి గ్రామానికి చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కర్ణాటక మాజీ మంత్రి బోసురాజు తనయుడు, కాంగ్రెస్ నాయకుడు రవి బోసురాజు మరియు స్థానిక సర్పంచ్ ఎల్లమ్మ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా లింగదహళ్ళిలోని దేవదుర్గ బంగారు ఖనిజ బ్లాక్ వ్యూ పాయింట్ నుంచి ఖనిజ అన్వేషణ చేపట్టనున్న ప్రాంతాలను ఉప ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అక్కడి బ్లాక్ నుంచి సింగరేణి అధికారులు సేకరించిన వివిధ రకాల ఖనిజ నమూనాలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించబోయే బంగారం, రాగి వెలికితీత, అన్వేషణ ప్రక్రియల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సింగరేణి అధికారులు మరియు కర్ణాటక రాష్ట్ర అధికార యంత్రాంగంతో డిప్యూటీ సీఎం సమీక్షా సమావేశం నిర్వహించి ఖనిజ అన్వేషణపై దిశా నిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి పర్యటన ముగించుకుని లింగదహళ్ళి గ్రామంలోని చారిత్రక నేపథ్యం కలిగిన శ్రీ పరమానంద శివాలయాన్ని దర్శించుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ సీకే వెంకటేశ్వర్లు, జీఎం పంకజ్ కుల శ్రేష్ఠ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ప్రజాప్రతినిధులు, సింగరేణి ఉన్నతాధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# మిర్ ఆలం చెరువుకు సర్కారు కొత్త హంగులు

**వాటర్ స్పోర్ట్స్‌కు డిజైన్**
మిర్ ఆలం చెరువులో వాటర్ స్పోర్ట్స్ నిర్వహించేలా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. అవసరమైన సాంకేతిక, పర్యావరణ, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా బోటింగ్, జల క్రీడలు, అడ్వెంచర్ కార్యకలాపాలకు అవకాశాలను పరిశీలించాలన్నారు. దీంతో యువతతో పాటు కుటుంబాలకు కూడా ఆకర్షణీయమైన వినోద కేంద్రంగా మిర్ ఆలం మారుతుందని అభిప్రాయపడ్డారు. చెరువు చుట్టూరా ఫుడ్‌కోర్టులు, పచ్చని పార్కులు, విశ్రాంతి ప్రదేశాలు, కుటుంబ వినోద సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. చిన్నారుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు, వినోద, కార్యకలాపాల కేంద్రాలను కూడా అభివృద్ధి చేయాలన్నారు. పాదచారులకు అనుకూలంగా వాకింగ్, పబ్లిక్ స్పేస్‌లను తీర్చిదిద్దడంతో పాటు రాకపోకల సౌకర్యాన్ని మెరుగుపరచనున్నారన్నారు.

**ఐలాండ్లకూ కొత్త రూపు**
మిర్ ఆలం చెరువులో ఉన్న ఐలాండ్లను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. ప్రకృతి ఆధారిత విశ్రాంతి కేంద్రాలు, గ్లాంపింగ్(టెంట్లు వేయడం), ఇతర పర్యాటక కార్యకలాపాలకు ఈ ప్రాంతాన్ని వినియోగించుకునే అవకాశాలను అధికారులను పరిశీలించాలని చెప్పారు. వెడ్డింగ్, ఈవెంట్ డెస్టినేషన్ల ఏర్పాటుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేసే అంశంపై దృష్టి సారించాలన్నారు. నాణ్యమైన పర్యాటక, వినోద సదుపాయాల అభివృద్ధిలో పీపీపీ విధానంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి ఉపాధి అవకాశాలు కల్పించాలని వెల్లడించారు.

**జూ పార్కుతో సమగ్ర పర్యాటక అనుసంధానం**
సమీపంలోని నెహ్రూ జూలాజికల్ పార్కుతో మిర్ ఆలం ట్యాంక్ అభివృద్ధిని అనుసంధానం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జూ సందర్శన, ప్రకృతి, చెరువు అందాలు, కుటుంబ వినోదం అన్నీ ఒకే పర్యాటక అనుభవంగా అందించడమే లక్ష్యంగా ఉండాలని చెప్పారు. ట్యాంక్ పునరుజ్జీవనం, పరిసర ప్రాంతాలు, ఐలాండ్ల అభివృద్ధికి సంబంధించిన డీపీఆర్ ప్రస్తుతం రూపుదిద్దుకుంటుందన్నారు

**సస్పెన్షన్ బ్రిడ్జి పనుల్లో 50 శాతం పురోగతి**
అయితే, మిర్ ఆలం ట్యాంక్‌పై నిర్మిస్తున్న ఐకానిక్ బ్రిడ్జి పనులు కూడా పురోగతిలో ఉన్నాయి. ఆగస్టు 27, 2026 నాటికి లక్ష్యంగా పెట్టుకున్న 544 పైల్స్‌లో 273 పూర్తయ్యాయి. అంటే 50.18 శాతం పనులు పూర్తయ్యాయి. 62 పైల్ క్యాప్స్‌లో 28 పూర్తికాగా, 45.16 శాతం పురోగతి



నమోదైంది. 62 పియర్-కమ్-పియర్ క్యాప్స్‌లో ఇప్పటి వరకు ఆరు పూర్తయ్యాయి. విమానాశ్రయానికి సమీపంలో ఉన్న మిర్ ఆలం చెరువును పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సందర్భంగా సూచించారు. చారిత్రక చెరువు, పచ్చని పరిసరాలు, నెహ్రూ జూ పార్కు సమీపం, ఐలాండ్లు, వాటర్ స్పోర్ట్స్, కుటుంబ వినోదం, ఫుడ్‌కోర్టులు, ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జితో మిర్ ఆలం ట్యాంక్‌కు సరికొత్త గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. సమగ్ర అభివృద్ధి పూర్తయితే హైదరాబాద్ నగరవాసులతో పాటు దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించే ప్రముఖ పర్యాటక కేంద్రంగా మిర్ ఆలం ట్యాంక్ మారనుంది. కుటుంబం మొత్తం ఒకే చోట రోజంతా ప్రకృతి, వినోదం, జలక్రీడలు, విశ్రాంతిని ఆస్వాదించేలా మిర్ ఆలం చెరువును తీర్చిదిద్దనున్నారు.

# విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసి, విద్యాసంస్థల భూములను రియల్ ఎస్టేట్ మాఫియాకు ధారాదత్తం చేసే కుట్ర చేస్తోంది కాంగ్రెస్ సర్కార్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించి, విద్యాసంస్థల విలువైన భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ధారాదత్తం చేసేందుకు కుట్ర పన్నుతోందని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గురువారం ఉదయం రామంతపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులను పరామర్శించేందుకు వెళ్లకుండా పోలీసులు తార్నాకలోని ఆయన నివాసంలో అక్రమంగా గృహనిర్బంధం (హౌస్ అరెస్ట్) చేసిన నేపథ్యంలో, తన నివాసంలోనే అత్యవసర మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కళ్యాణ్ నాయక్, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ గణేష్ కుందే, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ రవి నాయక్, తదితర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు మాట్లాడుతూ.. మొన్న నాంపల్లి పార్టీ కార్యాలయంలో చేపట్టిన 'ఫీజుల బకాయి – బీజేపీ లడాయి' నిరాహార దీక్షకు వేలాదిగా తరలి వచ్చిన విద్యార్థుల్లో పాలిటెక్నిక్ విద్యార్థులు కూడా ఉన్నారని గుర్తుచేశారు. జీవో 97 వల్ల తమ భవిష్యత్తు అంధకారంలో పడిపోతోందని, కాలేజీకి వచ్చి సమస్యలను పరిశీలించాలని వారు ఆహ్వానించినందునే తాను, పార్టీ యువమోర్చా బృందం రామంతపూర్ వెళ్లాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. విద్యార్థులను కలవడానికి వెళ్తుంటే పోలీసులను ఇంటి చుట్టూ మోహరించి నిర్బంధించడం కాంగ్రెస్ పిరికితనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. బీజేపీ చేస్తున్న పోరాటం కేవలం రెండు రోజుల దీక్షకో, ఫీజుల కోసమో కాదని.. ఇది తెలంగాణలోని యావత్ విద్యావ్యవస్థ, 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన జీవన్మరణ సమస్య అని స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ తోడుదొంగల్లా విద్యావ్యవస్థను నాశనం చేశాయని విమర్శించారు. గత పదేళ్లలో 13 రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లు, లెక్చరర్ల రిక్రూట్‌మెంట్ చేపట్టలేదని, బ్లాక్ గ్రాంట్ల నిధులు వాడాల్సిన దుస్థితి కల్పించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ. 1,000 కోట్లు ఇస్తామని ఏడాది క్రితం హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పటివరకు నయాపైసా విదల్చలేదని ఎద్దేవా చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకాలు లేక, ప్రమోషన్లు, హెల్త్ కార్డులు ఇవ్వక, చివరకు పెన్షన్లు సక్రమంగా రాక రిటైర్డ్ ఉపాధ్యాయ కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకునే దయనీయ పరిస్థితి నెలకొందన్నారు. "ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వడానికి నా దగ్గర డబ్బులు లేవు, నేనేం చేయాలి?" అని అసెంబ్లీ, కౌన్సిల్ వేదికగా స్వయంగా ముఖ్యమంత్రే చేతులెత్తేయడం ప్రభుత్వ దివాలాకోరుతనానికి నిదర్శనమన్నారు. తాను ఒక అధ్యాపక కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా ఉపాధ్యాయుల, విద్యార్థుల కష్టాలను దగ్గరుండి చూశానని ఆవేదన వ్యక్తం చేశారు.పాలిటెక్నిక్ కళాశాలల్లో అమల్లోకి తెచ్చిన శక్తి స్కీమ్ కాన్సెప్ట్, వివాదాస్పద జీవో 97 వెనుక ప్రభుత్వానికి దుర్మార్గమైన ఎజెండా ఉందని ఆయన సంచలన ఆరోపణ చేశారు. సాంకేతిక విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను ఇంజనీరింగ్‌కు దూరం చేస్తూ, ఈసెట్ (ECET) రద్దు దిశగా అడుగులు వేస్తున్నారని మండిపడ్డారు. మసాబ్ ట్యాంక్, రామంతపూర్, మహబూబ్‌నగర్, నల్గొండ వంటి ప్రాంతాల్లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలకు ఉన్న వేల కోట్ల విలువైన ప్రైమ్ ల్యాండ్స్‌ను కొల్లగొట్టి, రియల్ ఎస్టేట్ మాఫియాకు కట్టబెట్టడానికే పాలిటెక్నిక్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. సెంట్రల్ యూనివర్సిటీలో రాత్రికి రాత్రే బుల్డోజర్లు పెట్టి వందల ఎకరాలు ఆక్రమించే ప్రయత్నం చేస్తే సుప్రీంకోర్టు అడ్డుకుందని గుర్తుచేశారు. సమస్యలను పక్కదారి పట్టించేందుకే ప్రభుత్వం కేశవరావు, కోదండ రాంలతో కంటితుడుపు కమిటీలను వేసిందని, కాలయాపన చేయకుండా జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ద్వంద్వ వైఖరిని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో తిరుగుతూ 'ఛాత్రోం కీ గూంజ్' పేరుతో డ్రామాలు ఆడుతూ, విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్న రాహుల్ గాంధీ.. కాంగ్రెస్ పాలిత తెలంగాణలో విద్యార్థులు ఎదుర్కొంటున్న దుస్థితిపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. జార్ఖండ్‌లో విద్యార్థులు 23 రోజులు ప్రాణాలు చేతబట్టి నిరాహార దీక్ష చేస్తే పట్టించుకోని రాహుల్ గాంధీ, ఎన్నికల ముందు ఇక్కడికొచ్చి ఇచ్చిన 'యూత్ డిక్లరేషన్' హామీలను ఎందుకు అమలు చేయట్లేదో సమాధానం చెప్పాలన్నారు. ఢిల్లీకి ముడుపులు పంపడానికి ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న రేవంత్ సర్కార్.. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే తెలంగాణకు వచ్చి సీఎం రేవంత్ రెడ్డికి బుద్ధిచెప్పి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని హితవు పలికారు.విద్యార్థులను తాము ఎప్పుడూ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోలేదని, 'స్టూడెంట్ పవర్ ఈజ్ నేషన్స్ పవర్' అనే భావజాలంతో విద్యార్థుల

న్యాయమైన ఉద్యమానికి బీజేపీ ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణలో సమగ్ర మార్పు కోసం కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 'నూతన జాతీయ విద్యా విధానం' (NEP)ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమపై పీడీ యాక్టులు పెట్టినా, జైళ్లకు పంపినా, హౌస్ అరెస్టులు చేసినా విద్యార్థుల హక్కుల సాధన కోసం బీజేపీ పోరాటం ఆగదని శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు హెచ్చరించారు.

# NH - 65 హైదరాబాద్ - విజయవాడ రహదారి 17 బ్లాక్ స్పాట్స్ ఫ్లై ఓవర్లు అతి త్వరలో పూర్తి చేయాలి

- నిత్యం జరుగుతున్న ప్రమాదాలు నివారించాలంటే రహదారి విస్తరణ పనులు త్వరగా చేపట్టాలి
- 6+2 రహదారి విస్తరణ కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశాం
- తెలంగాణ రాష్ట్ర అభివృద్దే మా ధ్యేయం..మాకు ఎలాంటి బేషజాలు లేవు
- రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులతో కలిసి మరొక్కసారి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారిని కలుస్తాం..అవసరమైతే ప్రధాన మంత్రిని కలుస్తాం
- NH 65 విస్తరణ పనులతో పాటు ఇతర NHAI ప్రాజెక్ట్స్ త్వరగా చేపట్టాలని కోరతా
- సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలపై,కొన్ని చోట్ల రహదారికి రెయిలింగ్ లేని వార్తలపై ఆరా తీసిన మంత్రి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**

హైదరాబాద్ – విజయవాడ రహదారి పై నిత్యం జరుగుతున్న ప్రమాదాలతో ఇప్పటికే వేల మంది తమ ప్రాణాలను కోల్పోయారని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో గురువారం రోడ్లు భవనాల శాఖ పరిధిలోని పలు రోడ్లు, NH ప్రాజెక్ట్స్ పురోగతి పై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కోదాడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంతో పాటు ఇటీవల జరిగిన పలు ప్రమాదాలపై మంత్రి అధికారులను ఆరా తీశారు.హైదరాబాద్ – విజయవాడ రహదారిలో గుర్తించిన 17 బ్లాక్ స్పాట్స్ పై నిర్మిస్తున్న ఫ్లై ఓవర్లు,హై మాస్క్ లైట్స్ పనుల పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు.దాదాపు అన్ని ఫ్లై ఓవర్లు నిర్మాణ చివరి దశలో ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు.పెద్దకాపర్తి ఫ్లై ఓవర్ ఇప్పటికే ట్రాఫిక్ అనుమతిస్తుండగా,సూర్యాపేట ఈనాడు ఆఫీస్ వద్ద ఫ్లై ఓవర్ ట్రాఫిక్ అనుమతికి సిద్ధంగా ఉందన్నారు.చిట్యాల ఫ్లై ఓవర్ ఈ దసరా నాటికి పూర్తి చేయాలనీ,మిగతావి డిసెంబర్ చివరి నాటికి అందుబాటులోకి తేవాలని మంత్రి ఆదేశించారు. ఆ ఫ్లై ఓవర్ల నుండి ఈ సంక్రాంతికి వాహనాల రాకపోకలు సాగాలని అధికారులకు తేల్చి చెప్పారు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలపై,కొన్ని చోట్ల రహదారికి రెయిలింగ్ లేని వార్తలపై ఆరా తీసిన మంత్రి..NHAI అధికారులకు పలు సూచనలు చేశారు. మూగ జీవులు రహదారిపైకి రాకుండా రెయిలింగ్ తో పాటు,రోడ్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని



ఆదేశించారు.నిత్యం జరుగుతున్న ప్రమాదాలు నివారించాలంటే ఈ రహదారి విస్తరణ పనులు త్వరగా చేపట్టాలన్నారు. 6+2 రహదారి విస్తరణ కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని పలుమార్లు కలిశామని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్దే తమ ధ్యేయమని, అందుకోసం తమకు ఎలాంటి బేషజాలు లేవు అని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశారన్నారు.రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులతో కలిసి మరొక్కసారి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారిని కలుస్తాం..అవసరమైతే ప్రధాన మంత్రిని కలుస్తామన్నారు.NH 65 విస్తరణ పనులతో పాటు,బుల్లెట్ ట్రైన్స్,ఇతర NHAI ప్రాజెక్ట్స త్వరగా చేపట్టాలని కోరతామని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.సమీక్షలో ఆర్ అండ్ బి ఈఎన్సి లింగారెడ్డి,సి.ఈ లు వసంత్ నాయక్,ధర్మారెడ్డి, పలువురు NH అధికారులు ఉన్నారు.

# తెలంగాణలో భారీగా ఆధునిక ధాన్య సైలోలు



- **నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 27:**

తెలంగాణలో ఏటేటా విస్తరిస్తున్న వరి సాగు, గణనీయంగా పెరుగుతున్న ధాన్యం ఉత్పత్తి, ప్రభుత్వ సేకరణ అవసరాలకు దీర్ఘకాలిక పరిష్కారంగా అత్యాధునిక ధాన్య సైలోల నిర్మాణానికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థను ఆదేశించారు. రాష్ట్రంలో అదనంగా 5 లక్షల నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల శాస్త్రీయ ధాన్య నిల్వ సామర్థ్యాన్ని సృష్టించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.ముఖ్యంగా ఈ సైలోల నిర్మాణం, నిర్వహణలో మహిళా స్వయం సహాయక సంఘాలను (SHGs) పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని మంత్రి సూచించారు. మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు కొత్త మార్గాలను తెరవడంతో పాటు, రాష్ట్ర ఆహార భద్రతకు అవసరమైన శాశ్వత మౌలిక సదుపాయాల నిర్మాణంలో వారిని భాగస్వాములను చేసే నమూనాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.పౌర సరఫరాల సంస్థ కార్యకలాపాలపై సీనియర్ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెరుగుతున్న ధాన్యం ఉత్పత్తి, సేకరణకు అనుగుణంగా నిల్వ సామర్థ్యాన్ని విస్తరించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు.మెరుగైన సాగునీటి సదుపాయాలు, సాగు విస్తీర్ణం పెరగడం, కనీస మద్దతు ధరకు ప్రభుత్వం ధాన్యం సేకరిస్తుండడంతో తెలంగాణలో వరి ఉత్పత్తితో పాటు ధాన్యం కొనుగోళ్లు కూడా ఏటేటా పెరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సేకరించిన ధాన్యాన్ని సురక్షితంగా, శాస్త్రీయంగా నిల్వ చేసేందుకు వ్యూహాత్మక ప్రాంతాల్లో ఆధునిక నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయడం అత్యవసరమైందన్నారు.

### సంప్రదాయ గోదాములతోనే సరిపోదు

భవిష్యత్ అవసరాలను కేవలం సంప్రదాయ గోదాములతో తీర్చడం సాధ్యం కాదని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణకు ఆటోమేటెడ్ హ్యాండ్లింగ్, శాస్త్రీయ సంరక్షణ, యాంత్రిక రవాణా, డిజిటల్ పర్యవేక్షణ వంటి అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలతో కూడిన నిల్వ నెట్‌వర్క్ అవసరమన్నారు.తేమ, పురుగులు, ఇతర నిల్వ సంబంధిత కారణాలతో ధాన్యం నష్టపోకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. ధాన్యం నిల్వ నుంచి తరలింపు వరకు ప్రతి దశలో నాణ్యత, భద్రత, సామర్థ్యాన్ని పెంచే విధంగా సైలో వ్యవస్థ ఉండాలని పేర్కొన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలు, గ్రామస్థాయి సంస్థలు, పౌర సరఫరాల సంస్థ భాగస్వామ్యంతో ఆధునిక సైలోల నిర్మాణం, నిర్వహణ చేపట్టేందుకు అనువైన నమూనాలను అధ్యయనం చేయాలని మంత్రి ఆదేశించారు. ఇందులో పౌర సరఫరాల సంస్థ, మహిళా సంఘాలు, ఇతర భాగస్వామ్య సంస్థల బాధ్యతలను స్పష్టంగా నిర్వచించాలని చెప్పారు. సైలోలు ఆర్థికంగా స్వయం సమర్థంగా, వృత్తిపరంగా నిర్వహించబడేలా తగిన ఆర్థిక, కార్యాచరణ నమూనాలను రూపొందించాలన్నారు."రాష్ట్ర ధాన్య నిల్వ మౌలిక సదుపాయాలను కేవలం వచ్చే కొనుగోలు సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని కాదు... రాబోయే దశాబ్దాల అవసరాలను ముందుగానే అంచనా వేసి నిర్మించాల్సిన ఆవశ్యకత ను ఆయన వివరించారు.ప్రస్తుతం తెలంగాణలో పౌర సరఫరాల సంస్థ, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ, కేంద్ర గిడ్డంగుల సంస్థ, భారత ఆహార సంస్థ, వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ప్రైవేటు పెట్టుబడిదారుల గోదాముల ద్వారా ధాన్యం నిల్వ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు సొంతంగా సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్నప్పటికీ, ప్రతి సీజన్‌లో భారీగా సేకరిస్తున్న ధాన్యాన్ని నిల్వ చేసేందుకు ఇతర సంస్థలు, అద్దె గోదాములపై ఆధారపడాల్సి వస్తోందన్నారు.

### 90 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు సిద్ధమైన వ్యవస్థ

ఇటీవలి ధాన్యం సేకరణ పరిమాణమే రాష్ట్ర నిల్వ వ్యవస్థపై పెరుగుతున్న ఒత్తిడిని తెలియజేస్తోందని మంత్రి చెప్పారు. ఈ ఏడాది రబీ సీజన్‌లో పౌర సరఫరాల సంస్థ 90 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం సేకరించేందుకు సిద్ధమైందని, కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తక్షణమే సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.భారీ స్థాయిలో పెరుగుతు న్న ధాన్యం సేకరణకు, అందుబాటులో ఉన్న శాశ్వత శాస్త్రీయ నిల్వ సామర్థ్యానికి మధ్య పెరుగుతున్న అంతరం కొత్త సైలోల నిర్మాణం ఎంత అత్యవసరమో స్పష్టం చేస్తోందన్నారు.

### బియ్యం మిల్లర్ల బకాయిల వసూలుకు పటిష్ట వ్యూహం

డిఫాల్టర్ కస్టమ్ రైస్ మిల్లర్ల నుంచి రావాల్సిన బకాయిల వసూలును వేగవంతం చేసేందుకు సమర్థవంతమైన కార్యాచరణ రూపొందించాలని మంత్రి పౌర సరఫరాల సంస్థను ఆదేశించారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాలు, ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా బకాయిల వసూలు వ్యూహాన్ని సిద్ధం చేయాలని చెప్పారు. డిఫాల్టర్లపై చేపట్టే న్యాయపరమైన, విజిలెన్స్, పరిపాలనాపరమైన చర్యలన్నింటిలోనూ ప్రజాధనం తిరిగి రాబట్టడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు.

### ధాన్యం వేలంలో పూర్తి పారదర్శకత

ధాన్యం నిల్వల ప్రతిపాదిత వేలంపైనా మంత్రి సమీక్షించారు. తదుపరి విడత వేలం ప్రారంభించే ముందే లాట్ పరిమాణాలు, బిడ్డింగ్ నిబంధనలు, వేలం నిర్వహించే వేదికలను ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు.వేలం ప్రక్రియలో పారదర్శకత, ఏకరూపత, విస్తృత భాగస్వామ్యం ఉండేలా గవర్నమెంట్ ఈ-మార్కెట్‌ప్లేస్ (GeM), తెలంగాణ ఈ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ వంటి గుర్తింపు పొందిన ప్రభుత్వ వేదికలను వినియోగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.రాష్ట్రంలో పెరుగుతున్న ధాన్యం ఉత్పత్తికి తగిన నిల్వ సామర్థ్యాన్ని సృష్టించడం ద్వారా రైతుల కష్టార్జిత పంటకు భద్రత కల్పించడంతో పాటు, ప్రజాధనాన్ని కాపాడటం, నిల్వ నష్టాలను తగ్గించడం, పౌర సరఫరాల వ్యవస్థను మరింత ఆధునికంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో పౌర సరఫరాల అదనపు సంచాలకులు రోహిత్ సింగ్, పౌర సరఫరాల సంస్థకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## తుమ్మిడిహట్టి బ్యారేజ్‌పై సెప్టెంబర్ 1న ఢిల్లీలో కీలక సమావేశం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**

ప్రాణహిత నదిపై తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక, అంతర్రాష్ట్ర అంశాలపై సెప్టెంబర్ 1న ఢిల్లీలో కీలక సమావేశం జరగనుంది. కేంద్ర జల సంఘం (CWC) చైర్మన్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సేవా భవన్‌లో జరిగే ఈ సమావేశంలో తెలంగాణ, మహారాష్ట్ర జలవనరుల శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి చేసిన నిరంతర ప్రయత్నాల నేపథ్యంలోనే కేంద్ర జల సంఘం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. తుమ్మిడిహట్టి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం రేవంత్‌రెడ్డి మే 26న మహారాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాసి, రెండు రాష్ట్రాల మధ్య సమావేశం ఏర్పాటు చేసి పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం సూచించాలని కోరారు. ఈ అంశాన్ని ప్రధానమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లగా, ప్రధానమంత్రి కార్యాలయం జలశక్తి మంత్రిత్వ శాఖకు పంపించింది. అనంతరం ఆగస్టు 5న కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు సీఎం ప్రత్యేకంగా లేఖ రాసి కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. మహారాష్ట్ర గతంలో అంగీకరించిన 148 మీటర్ల ఎత్తుకు బదులుగా 152 మీటర్ల ఎత్తు ఉండేలా అంగీకారం సాధించేందుకు తెలంగాణ ప్రయత్నిస్తోంది. 148 మీటర్ల వద్ద అవసరమైన నీటిని గ్రావిటీ ద్వారా తీసుకోవడం సాధ్యం కాదని, భారీ పంపులు వినియోగిస్తే విద్యుత్ వ్యయం పెరుగుతుందని తెలంగాణ కేంద్రానికి వివరించింది. తక్కువ విద్యుత్ వ్యయంతో, దీర్ఘకాలికంగా రాష్ట్రానికి ప్రయోజనం కలిగేలా ప్రాజెక్టును నిర్మించాలన్నదే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన వాదన. సీడబ్ల్యూపీఆర్‌ఎస్ అధ్యయనాల ప్రకారం జలమట్టం పెంపుతో అదనపు ముంపు పరిమితంగానే ఉంటుందని కూడా ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది. వెనుకబడిన, కరవు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు అందించే ఈ కీలక ప్రాజెక్టును త్వరగా కార్యరూపంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కేంద్రం, మహారాష్ట్రతో వరుసగా సంప్రదింపులు కొనసాగిస్తోంది.

## రాష్ట్ర ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**




సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి అని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కష్టాల్లో అండగా నిలబడతాననే భరోసా, సుఖాల్లో కలిసి ఆనందించాలనే ఆప్యాయత, ఎన్ని పరిస్థితులు ఎదురైనా ఒకరికొకరు తోడుగా ఉండాలనే నమ్మకమే రాఖీ పండుగ స్ఫూర్తి అని మంత్రి అన్నారు.రాఖీ పౌర్ణమి ప్రతి ఇంట్లో ఆనందాన్ని, ప్రతి కుటుంబంలో ఆప్యాయ తను నింపాలని... సోదర సోదరీమణుల మధ్య ప్రేమానుబంధాలు జీవితాం తం ఇలాగే కొనసాగాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఐపిఎస్ గారితో నేషనల్ బీసీదళ్, తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు డి.వి.వి.సత్యనారాయణ భేటీ

**ఆంధ్రప్రదేశ్ వెలుతురు ఆగస్టు 27:**



గురువారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా... జిల్లా సూపరిం డెంట్ ఆఫ్ పోలీస్ గౌరవనీయులు శ్రీ. రాహుల్ మీనా ఐపీఎస్ గారిని, అమలాపురం డిప్యూటీ సూ పర్డెంట్ ఆఫ్ పోలీస్ డి.ఎస్.పి, శ్రీ ప్రసాద్ గారిని నేషనల్ బీసీ దళ్,తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు శ్రీ డి.వి.వి. సత్యనారాయణ ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిం ది.. ఈ కార్యక్రమంలో జిల్లాకు సంబంధించిన బీసీ దళ్ నాయకులు పాల్గొన్నారు..

# విశ్వ సమైక్యతకి సంస్కృత భాష పాత్ర కీలకం..!!

ప్రపంచంలో ప్రజలు అనేక రకాల భాషలు మాట్లాడుతారు కానీ ఏ భాషనుండైతే ఎక్కువ పదాలు స్వీకరించి తమ సొంత భాషని సృష్టించుకున్నారో అదే సంస్కృత భాష. అందుకే సంస్కృత భాషని అన్ని భాషలకి తల్లి వంటిదిగా స్వీకరిస్తారు. అటువంటి గొప్ప సంస్కృత భాషని అందించింది భారత దేశం కావటం భారతీయులందరూ గర్వపడవలసిన అంశం. ఈ గొప్పతనాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి రోజు హయగ్రీవ జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విశ్వ సంస్కృత దినోత్సవం జరుపుకుంటున్నారు. ఈ సంవత్సరం అది ఆగస్టు 28వ తారీఖున వచ్చిన శుభ సందర్భంలో అందరికీ విశ్వ సంస్కృత దినోత్సవ శుభాకాంక్షలు.ప్రస్తుత కాలంలో చాలామంది భారతీయులు సంస్కృత భాష పండితుల భాషని ఇది పూజలు పునస్కారాలకి పరిమితం అన్న అపోహలో ఉంటున్నారని ఇది వారి తప్పు కాదని భారత దేశ విద్యా విధానంలో మన వేల సంవత్సరాల చరిత్ర సంస్కృతి సంప్రదాయాలు ఘన కీర్తిని సరిగ్గా చెప్పకపోవటమే కారణం. సంస్కృత భాష ఎంత ప్రాచీనమైనదో అది ఎంత శాస్త్రీయమైనదో ఇప్పటి తరానికి కూడా ఎంత ముఖ్యమో అందరూ తెలుసుకోవాలి. సంస్కృత భాషలో కేవలం మన పురాణ ఇతిహాసాలు వేదాలే కాక విశ్వ మానవాళి ప్రగతికి కావలసిన అనేక అంశాలపై పరిశోధనలు చేసి గ్రంథాలు సంస్కృత భాషలోనే మన మహర్షులు రచించారు. వేల సంవత్సరాల పూర్వమే మన పూర్వీకులు మహర్షి పనిని, మహర్షి సుశ్రుత, మహర్షి కనద, మహర్షి ఆర్యభట్ట, మహర్షి భాస్కరాచార్య, మహర్షి పతంజలి వంటి అనేకమంది శాస్త్రజ్ఞులు శాస్త్రీయంగా అధ్యయనం చేసి అనేక అంశాలపై గ్రంథాలు రచించారు. వ్యవసాయం ఎలా చేయాలి అనే దానిపై కృషి శాస్త్రం, భవన నిర్మాణాల కోసం శిల్పశాస్త్రం, రసాయన పదార్థాలపై రసాయన శాస్త్రం, విమానాల నిర్మాణంపై విమానయాన శాస్త్రం, గణితంలో అనేక గ్రంథాలు, యోగ, ఆయుర్వేదం వంటి అనేక అంశాలపై సంస్కృతంలోనే రచించారు. ఇటువంటి వేల గ్రంథాలపై ప్రపంచంలో అనేక దేశాలలో వివిధ సంస్కృత విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసి అధ్యయనం చేస్తున్నారు. లండన్ లోని ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం, అమెరికాలోని హావర్డ్ విశ్వవిద్యాలయం, జర్నీలో 14 విశ్వవిద్యాలయాలు సంస్కృతాన్ని బోధిస్తున్నారు అధ్యయనం చేస్తున్నారు. అత్యంత శాస్త్రీయ మైన వ్యాకరణ బద్ధమైన సంస్కృత భాషలో కొన్ని కోట్ల శబ్దాలు ఉన్నాయి. అందుకే ప్రపంచంలో అత్యంత ప్రాచీనం గా చెప్పబడే గ్రీకు, లాటిన్ భాషలు సైతం సంస్కృత పదాలు ఉపయోగించుకుంటున్నాయి. ఇంగ్లీష్ భాషలో సైతం సంస్కృతం నుంచి తీసుకోబడ్డా అనేక పదాలు ఉన్నాయి. అంతేకాదు అనేక ఐరోపా దేశ భాషలలో అనేక సంస్కృత పదాలు కలుపుకున్నారు. ఇక తూర్పు దేశాలైన థాయిలాండ్ మలేషియా ఇండోనేషియా వంటి దేశాల భాషల్లో అయితే అనేక సంస్కృత పదాలు ఉన్నాయి. భారతదేశంలో అయితే అన్ని భాషలు ఎంతో కొంత సంస్కృత పదాలు వారి భాషలో కలుపుకొని ఉపయోగించుకుంటున్నారు ఉదాహరణకి తెలు గు భాషలోనే సుమారు 50% పైచిలుకు సంస్కృత పదాల్ని కలుపుకొని వాడుకుంటున్నాం. హిందీ, గుజరాతి, మరాఠీ, పంజాబీ వంటి భాషలు అయితే నేరుగా సంస్కృతం నుంచి వచ్చిన భాషలే.

తెలుగు కన్నడ మలయాళం తమిళ్ వంటి భాషల్లో అనేక సంస్కృత పదాల్ని ఉపయోగించుకొని వాడుతున్నాం. అందుకే సంస్కృత భాషని తక్కువ చేయకుండా మనది కాదు అన్న భావన లేకుండా ఆ భాష యొక్క గొప్పతనాన్ని గుర్తించి సంస్కృత భాషలో మన సంస్కృతం ఇమిడి ఉందన్న వాస్తవాన్ని తెలుసుకుంటూ విశ్వ సమైక్యతకి సంస్కృత భాష పాత్ర కీలకం కాగలదని తెలియజేస్తూ అందరికీ విశ్వ సంస్కృత దినోత్సవ శుభాకాంక్షలు.



పెద్దిరెడ్డి రవికిరణ్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఆంధ్ర ప్రదేశ్

# కవిత వ్యాఖ్యలు సరికావు

- బ్రాహ్మణులను అవమానించొద్దు
- బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బి శ్రీనివాస్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**

చెప్పుడు మాటలు చేటు తెస్తాయని అది గమనించి మెదలు కోవాలని రక్షణ సేన అధ్యక్షురాలు కవితకు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్ సూచించారు. గురువారం ఆయన గాంధీ భవన్లో వైస్ చైర్మన్ సుబ్రహ్మణ్య ప్రసాద్ తో కలిసి ఆయన మీడియా తో మాట్లాడారు.బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ పదవి విషయంలో తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత చేసిన వ్యాఖ్యలు సరికావని ఆయన పేర్కొన్నారు వ్యక్తుల ప్రాంతీయతను ముందుకు తెచ్చి ఒక సామాజిక వర్గాన్ని విభజించే ప్రయత్నం చేయడం తగదన్నారు. తనను చైర్మన్‌గా ప్రభుత్వం నియమించడం వెనుక ఎలాంటి ప్రాంతీయ అంశం లేదని, బ్రాహ్మణ సమాజ సంక్షేమం కోసం పనిచేయాలన్న ఉద్దేశంతోనే బాధ్యతలు అప్పగించారని తెలిపారు. తాను చెప్పుడు మాటల ద్వారా కవిత ఆరోపించి నట్టుగా ఆంధ్ర ప్రాంత వ్యక్తిని కాదని పూర్వీకులు ఖమ్మం ప్రాంతావాసులని తాను నల్గొండ జిల్లా నడిగూడెంలో జన్మించానని విద్యాభ్యాసం మొత్తం తెలంగాణ లోనే సాగిందని ఆయన వివరించారు.పదవులు ప్రాంతంతో పాటు వారి సామర్థ్యం, సేవా భావం, సమాజానికి చేసిన కృషిని పరిగణనలోకి తీసుకుని ఇస్తారని ఆ విషయం ఎంపీ, ఎమ్మెల్సీ గా చేసిన కెసిఆర్ బిడ్డ కవితకు తెలవక పోవడం విచారకరమన్నారు. తెలంగాణ ఉద్యమంలో బ్రాహ్మణ సమాజం కూడా తన వంతు పాత్ర పోషించిందని శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణలోని బ్రాహ్మణుల సంక్షేమం, పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం, విద్యార్థులకు విద్యా అవకాశాలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. బ్రాహ్మణ సమాజాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలని అన్నీ పార్టీల చెందిన బ్రాహ్మణ బంధువులు తన పదవి ప్రమాణ



కార్యక్రమం లో పాల్గొన్నారని ఆ విషయం రక్షణ సేన లోని బ్రాహ్మణ వ్యక్తులను అడగాలని ఆయన కవిత కు సూచించారు. పార్టీలు వ్యక్తులను పరిషత్ పట్టించుకోదని అది అందరికి ఉపయోగ పడుతుందని తెలిపారు ప్రాంతం గురించి ప్రశ్నించడం కంటే, బ్రాహ్మణుల కోసం నేను ఏం చేస్తానన్నదే ముఖ్యం. కవిత చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతంగా నన్ను బాధించడమే కాకుండా, బ్రాహ్మణ సమాజాన్ని కూడా అవమానించేలా ఉన్నాయన్నారు తెలంగాణలో ఉన్న ప్రతి బ్రాహ్మణ కుటుంబం అభివృద్ధి కోసం పనిచేస్తానని ఎవరు ఎన్ని విమర్శలు చేసినా వెనక్కి తగ్గేది లేదని శ్రీనివాస్ స్పష్టం చేశారు.ప్రాంతీయత పేరుతో సమాజంలో చిచ్చు పెట్టడం కంటే తెలంగాణ అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమంపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. బ్రాహ్మణ పరిషత్‌ను రాజకీయ వేదికగా కాకుండా సంక్షేమ వేదికగా బలోపేతం చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.ఏ పార్టీ చేయని విదంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నెత్రుత్వంలో బ్రాహ్మణ జాతి అభివృద్ధి కి తోడ్పాటు నిస్తున్నారని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు తో పాటు వివిధ శాఖల్లో బ్రాహ్మణ అధికారులు కీలక శాఖల్లో ఉన్నారని బస్వరాజ్ శ్రీనివాస్ తెలిపారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా 5,000 ప్రత్యేక బస్సులు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా టీజీఎస్ఆర్టీసీ విస్తృత ఏర్పాట్లు - మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 27:**



రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆగస్టు 27 గురువారం నుంచి ఆగస్టు 31 సోమవారం వరకు ప్రయాణికుల సౌకర్యార్థం 5,000 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఆగస్టు 26న మిలాద్-ఉన్-నబీ, ఆగస్టు 28న రాఖీ పౌర్ణమి, ఆగస్టు 30న ఆదివారం సెలవు రావడంతో పండుగకు ముందే ప్రయాణికుల రద్దీ ప్రారంభమవుతుందని మంత్రి తెలిపారు. అలాగే తిరుగు ప్రయాణాల రద్దీ ఆగస్టు 30 ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆగస్టు 31 సోమవారం వరకు కొనసాగే అవకాశం ఉందన్నారు.గత ఏడాది రాఖీ పౌర్ణమి సందర్భంగా 4,760 ప్రత్యేక బస్సులను నడిపించగా, ఈ ఏడాది ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 240 బస్సులను అదనంగా పెంచి మొత్తం 5,000 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు.గత ఏడాది ప్రత్యేక బస్సుల ద్వారా సుమారు 3.68 కోట్ల మంది ప్రయాణికులు ప్రయాణించగా, అందులో 2.51 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉన్నారని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి కూడా ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రద్దీ ఉన్న ప్రాంతాలకు అదనపు బస్సులను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు.రాఖీ పౌర్ణమి, తిరుగు ప్రయాణాల రద్దీ నేపథ్యంలో అవసరమైన చోట అదనపు బస్సులను నడపడంతో పాటు ప్రయాణికుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. మహిళా ప్రయాణికులకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం యథావిధిగా కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. పండుగ రద్దీ సమయంలో ఆర్టీసీ ఉద్యోగులు సమష్టిగా, ఓర్పుతో విధులు నిర్వహిస్తూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను వినియోగించుకుని సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన కోరారు.

# ప్రతి ఇంటిలో మొక్కలు పెంచే సంస్కృతిని ప్రోత్సహించాలి

నగర జీవనంలో పెరుగుతున్న ఒత్తిడి, కాలుష్యం నేపథ్యంలో హరిత వాతావరణాన్ని పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.హైదరాబాద్‌లోని ఐమ్యాక్స్ థియేటర్ పక్కన హెచ్ఎండీఏ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన 20వ గ్రాండ్ నర్సరీ మేళా – ఆల్ ఇండియా హార్టికల్చర్ & అగ్రికల్చర్ షోను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ ని పరిశీలించిన మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. 2015 సంవత్సరం నుంచి ప్రతి ఏడాది జనవరి, ఆగస్టు నెలల్లో క్రమం తప్పకుండా నర్సరీ మేళాను నిర్వహించడం అభినందనీయమని మంత్రి అన్నారు. ప్రజలకు వివిధ రకాల మొక్కలను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఇంటి స్థాయిలో గార్డెనింగ్‌ను ప్రోత్సహించడానికి ఈ మేళా మంచి అవకాశంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఆగస్టు 27 నుంచి 31వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరగనున్న ఈ మేళాలో 110కి పైగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా వివిధ నర్సరీల నుంచి తీసుకొచ్చిన అనేక రకాల మొక్కలను ప్రజలకు అందుబాటులో ఉంచారు. టెర్రస్ గార్డెనింగ్, వెర్టికల్ గార్డెనింగ్, హైడ్రోపోనిక్ గార్డెనింగ్‌కు అవసరమైన మొక్కలతో పాటు పూల మొక్కలు, మెడిసినల్ ప్లాంట్స్, బోన్సాయి, అలంకరణ మొక్కలు వంటి విభిన్న రకాల మొక్కలు మేళాలో అందుబాటులో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్, కోల్కతాతో పాటు ఢిల్లీ, హర్యానా, గుజరాత్, ముంబయి, బెంగళూరు, పూణే, షిర్డీ, చెన్నై, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి మొక్కలను తీసుకొచ్చారు. నాగాలాండ్ నుంచి వచ్చిన కాక్టస్ వంటి ప్రత్యేక ఆకర్షణ కలిగిన మొక్కలు కూడా మేళాలో ఉన్నాయని వివరించారు. సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేలా రూ.20 నుంచి రూ.2.5 లక్షల విలువైన మొక్కల వరకు వివిధ రకాల మొక్కలు మేళాలో లభిస్తున్నాయని మంత్రి తెలిపారు. మొక్కల పెంపకానికి అవసరమైన మెటీరియల్స్, ఆర్గానిక్ ఎరువులు, ఫెర్టిలైజర్లు, టెర్రకోట కుండీలు తదితర సామగ్రి కూడా ఒకే చోట లభించడం మేళా ప్రత్యేకతగా పేర్కొన్నారు.దేశంలోని వివిధ ప్రాంతాల్లో లభించే అరుదైన, ప్రత్యేకమైన మొక్కలను హైదరాబాద్ నగర ప్రజలకు ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావడం గొప్ప విషయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రతి ఇంటిలో మొక్కలు పెంచే సంస్కృతిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మొక్కలు ఇంటి అందాన్ని పెంచడమే కాకుండా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తాయని మంత్రి తెలిపారు. ఇంటి ఆవరణలో మొక్కలు పెంచడం ద్వారా ఒత్తిడి తగ్గి మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఇంటి పరిసరాల్లో చల్లని వాతావరణం ఏర్పడటానికి కూడా మొక్కలు దోహదపడతాయని అన్నారు. మొక్కల పెంపకాన్ని అలవాటుగా చేసుకోవడం ద్వారా సమయాన్ని సృజనాత్మకంగా వినియోగించుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు.

నగర జీవనంలో పెరుగుతున్న ఒత్తిడి, కాలుష్యం నేపథ్యంలో హరిత వాతావరణాన్ని పెంచుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ మేళా ద్వారా ప్రజలకు మొక్కలపై అవగాహన పెరగడంతో పాటు ఇంటి స్థాయిలో గార్డెనింగ్‌ను ప్రోత్సహించడానికి మంచి అవకాశం లభిస్తుందని మంత్రి అన్నారు. హైదరాబాద్ నగర వాసులందరూ ఈ ఐదు రోజుల నర్సరీ మేళాను సందర్శించి, తమకు నచ్చిన మొక్కలను కొనుగోలు చేసి తమ ఇళ్లను మరింత పచ్చదనంతో నింపాలని కోరారు.

# అంతర్జాతీయ పోటీలకు వెళ్లే ప్రతీ క్రీడాకారుడిని ప్రధాని మోడీ స్వయంగా కలుస్తారు







- ఎవరైనా గెలిస్తే తల్లిదండ్రులు లేదా కోచ్‌ల కంటే ముందే స్వయంగా ఫోన్ చేసి అభినందిస్తారు.
- ఒకవేళ ఓడిపోయినా సరే, క్రీడాకారులు నిరుత్సాహ పడకుండా వారికి ధైర్యం చెబుతూ అండగా నిలుస్తున్నారు.
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు మాట్లాడిన ముఖ్యంశాలు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా, దేశవ్యాప్తంగా ఉన్న 1500 విద్యా సంస్థల విద్యార్థులు మరియు యువ క్రీడాకారులతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆన్‌లైన్ ద్వారా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారు.ప్రధాని మోడీ నాయకత్వంలో క్రీడలను ప్రోత్సహించడం ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా ఉంది. గతంలో క్రీడల పట్ల నిర్లక్ష్యం ఉండేదని, రాజకీయ జోక్యం వల్ల ప్రతిభ ఉన్న నిజమైన క్రీడాకారులకు తగిన అవకాశాలు దక్కేవవి కాదని మంత్రి తెలిపారు. మన దేశంలో ప్రపంచంలోనే అత్యధిక యువత మరియు విద్యార్థుల జనాభా ఉన్నప్పటికీ, గతంలో క్రీడలను విస్మరించారు. కానీ నేడు పరిస్థితి మారుతూ ఉంది. కింది స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రధాని శ్రీకారం చుట్టడంతో, అంతర్జాతీయ పోటీల్లో మన దేశం ఎక్కువ పతకాలు సాధిస్తోందని పేర్కొన్నారు.అంతర్జాతీయ పోటీలకు వెళ్లే ప్రతీ క్రీడాకారుడిని ప్రధాని మోడీ స్వయంగా కలుస్తారు. ఎవరైనా గెలిస్తే తల్లిదండ్రులు లేదా కోచ్‌ల కంటే ముందే స్వయంగా ఫోన్ చేసి అభినందిస్తారు. ఒకవేళ ఓడిపోయినా సరే, క్రీడాకారులు నిరుత్సాహ పడకుండా వారికి ధైర్యం చెబుతూ అండగా నిలుస్తున్నారు. క్రీడాకారులకు కావలసిన పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు, వారికి నచ్చిన దేశంలో, నచ్చిన కోచ్‌లతో శిక్షణ ఇప్పించేందుకు ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తోంది. దేశంలోని యువజనాభా ప్రాతిపదికన క్రీడల్లో అత్యధిక పతకాలు సాధించాలన్నదే ప్రధాని లక్ష్యం. భారతదేశం 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వబోతోంది. అలాగే 2036 ఒలింపిక్స్ మన దేశంలో జరిగేలా విదేశాలతో చర్చలు జరుపుతూ గట్టి ప్రయత్నాలు చేస్తున్నాము. అప్పటికల్లా ప్రపంచ దేశాలతో సమానంగా క్రీడా రంగంలో భారత్ ముందుండాలనేది మన ప్రయత్నం.విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల అధినేతలు అందరూ చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలి. అందరం కలిసికట్టుగా ప్రయత్నిస్తే రానున్న రోజుల్లో ప్రపంచ క్రీడా చిత్రపటంలో భారతదేశం అగ్రస్థానానికి చేరుకోవడం తథ్యం అని మంత్రి పిలుపునిచ్చారు.



# పాలిటెక్నిక్ విద్యార్థుల శాంతియుత నిరసనలకు బీజేపీ మద్దతు

- రామంతపూర్ పాలిటెక్నిక్ విద్యార్థులకు మద్దతుగా వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు గారితో సహా పార్టీ నేతల హౌస్ అరెస్టులను ఖండిస్తున్నాం
- వివాదాస్పద జీవో 97ను తక్షణమే బేషరతుగా రద్దు చేయాలి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నడుపుతున్నది ప్రజా పాలన కాదు, పోలీసుల నిర్బంధ పాలన అని స్పష్టమవుతోంది. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే వివాదాస్పద జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్క్, మాసాబ్‌ట్యాంక్, రామంతపూర్ నుంచి మొదలుకొని వనపర్తి, పరకాల దాకా విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా రోడ్డెక్కితే.. వారిపై లాఠీఛార్జీలు చేయించడం, అరెస్టులు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.రామంతపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల న్యాయమైన ఆందోళనకు మద్దతు తెలపడానికి వెళ్తున్న మా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారితో పాటు పార్టీ ముఖ్య నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయించడం కాంగ్రెస్ పిరికితనానికి నిదర్శనం. చేతిలో రాజ్యాంగ పుస్తకం పట్టుకుని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పాలిత తెలంగాణలో విద్యార్థుల హక్కులను కాలరాస్తుంటే ఎందుకు కనిపించడం లేదు?పాలిటెక్నిక్ సాంకేతిక విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, విద్యార్థులకు ఉన్నత విద్య (ఈసెట్) అవ



కాశాలను దూరం చేసే కుట్రలను రేవంత్ రెడ్డి సర్కార్ తక్షణమే విరమించుకోవాలి. కంటితుడుపు కమిటీలతో కాలయాపన చేయకుండా వివాదాస్పద జీవో 97ను వెంటనే బేషరతుగా రద్దు చేయాలి. తెలంగాణ విద్యార్థుల న్యాయమైన హక్కుల సాధన కోసం భారతీయ జనతా పార్టీ అండగా నిలబడి చివరిదాకా రాజీలేని పోరాటం చేస్తుంది.

# క్రీడా రంగ అభివృద్ధికి కేంద్రం పెద్దపీట

- **అట్టడుగు స్థాయి ప్రతిభను వెలికి తీస్తున్న 'ఖేలో ఇండియా': కుమార్ యాదవ్**

**కూకట్ పల్లి ఆగస్టు 27 వెలుతురు:**
దేశంలో క్రీడా రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని మేరా యువ భారత్ సభ్యుడు కుమార్ యాదవ్ అన్నారు. రేపు నిర్వహించనున్న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆల్విన్ కాలనీ డివిజన్ లో మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యువత, క్రీడాకారుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న 'ఖేలో ఇండియా సంవాద్' కార్యక్రమాన్ని లైవ్ ద్వారా యువత, క్రీడాకారులు వీక్షించేలా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేయడం, అట్టడుగు స్థాయి నుంచి క్రీడా ప్రతిభను గుర్తించి జాతీయ స్థాయికి తీసుకెళ్లడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'ఖేలో ఇండియా' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. గ్రామ స్థాయి నుంచి పట్టణాల వరకు క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తూ ఆధునిక క్రీడా మైదానాలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. యువత తమ జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. క్రీడలపై ఆసక్తి పెంచుకోవడంతో పాటు క్రమశిక్షణను అలవర్చుకుని ఉన్నత




విద్యను అభ్యసిస్తూ అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. నరేంద్ర మోదీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం దేశంలో క్రీడా రంగానికి మరింత ప్రాధాన్యత లభించిందని కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి సైక్లింగ్ క్రీడాకారుడు సాయి చరణ్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మేరా యువ భారత్ వాలంటీర్లు శ్రీధర్, రేవంత్, రాజు, పలువురు క్రీడాకారులు, యువత పాల్గొన్నారు.

# ఓటర్లు తమ ఓటరు వివరాలను పరిశీలించి ఏవైన తప్పులు, అభ్యంతరాలు ఉన్నట్లయితే గ్రామ సభలలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలి

- **మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**మేడ్చల్ జిల్లా వెలుతురు ఆగస్టు 27:**
ఓటర్లు తమ ఓటరు వివరాలను పరిశీలించి ఏవైన తప్పులు, అభ్యంతరాలు ఉన్నట్లయితే గ్రామ సభలలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. గురువారం శామీర్ పేట్ మండలంలో శామీర్ పేట్ గ్రామంలో సర్ పై నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ హాజరై, మట్లాడతూ గ్రామసభను పూర్తి పారదర్శకతతో, నిబంధనల ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటరు సవరణ పై ఏలాంటి సందేహాలు ఉన్న గ్రామ సభలలో నివృత్తి చేసుకోవాలన్నారు. 2002 లో ఓటరు జాబితాలో ఉన్న వివరాలు, ప్రస్తుతం ఉన్న జాబితాలో వివరాలు సరిచూడడం జరిగింది. మీరు ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలలో 2002 నాటి వివరాలు లేకపోయినట్లయిన, చిన్న చిన్న సవరణలు, ఉన్నట్లుతే వారి డాక్యుమెంట్స్ వెరిఫై చేసుకొని సవరణ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్స్ BLO లు వచ్చి నోటీస్ ఇస్తారు, ఓటరుకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఇవ్వగలిగితే మీ పేరు ఫైనల్ జాబితాలో ఉంటుందని, ప్రతి ఒక ఓటరు బిఎల్ ఓలతో సహాకరించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు సవరణ జాబితాకు సంబంధించి 11 డాక్యుమెంట్స్ ఏవైతే ఉన్నాయో, మీ దగ్గర ఏది అందుబాటులో ఉందని చూసుకొని ఆ డాక్యుమెంట్స్ బిఎ ల్ఓకు ఇస్తే తప్పకుండా ఫైనల్ పబ్లికేషన్ చేసేటప్పుడు మీ పేరు, మీ కుటుంబ సభ్యులు వారందరి పేర్లు కూడా వస్తాయన్నారు. ఓటరు సవరణ పై ఏవైనా సందేహాలు ఉంటే అడగమని కలెక్టర్ కోరగా, కొంతమంది ఓటరు జాబితాలో ప్రస్తుత ఫోటో అప్ డేట్ కావడం లేదని తెలుపగా, కలెక్టర్ స్పందిస్తూ ఫైనల్ లిస్టులో ఫోటో సవరింపులు జరుగుతాయని తెలిపారు. కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారు ఫార్మ్ 6, చనిపోయిన వాళ్లకు సంబంధించినది ఫార్మ్ 7, మీకు ఎటువంటి సవరణలు చేయాలన్నా అంటే పేరు, ఫోన్ నంబర్, అడ్రస్ వంటి ఎలాంటి సవరణలు ఉన్న ఫార్మ్ 8 లో చేసుకోవాలన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని సూచించారు. అనంతరం ప్రక్కనే ఉన్న అంగన వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ కేంద్రంలో ఎంత మంది పిల్లలు ఉన్నారని, వారికి సరైన పౌష్టికాహారం అందుతుందా అని కలెక్టర్ అంగన్ వాడీ టీచరును అడిగి తెలుసుకున్నారు.



పిల్లలు హైట్ కు తగిన వెయిట్ ఉండేలా వారికి ఆహారం అందించాలని సూచిం చారు.బరువు తగ్గకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్నారులతో కలెక్టర్ ముచ్చ టించి ఆనందించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ వెంకట్ రెడ్డి, శామీర్ పేట్ తహాసీల్దారు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధరాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు, పాల్గొన్నారు.




# రాఖీ బంధం – బాలికల భద్రతకు మన ప్రతిజ్ఞరాఖీ వేడుకలు & సంతకాల ప్రచారం

- **రంగారెడ్డి జిల్లా రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ,**

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 27:**
రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో, బేటీ బచావో – బేటీ పడావో (BBBP) కార్యక్రమంలో భాగంగా "రాఖీ బంధం – బాలికల భద్రతకు మన ప్రతిజ్ఞ" అనే సందేశంతో రాఖీ వేడుకలు మరియు సంతకాల ప్రచార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన భారీ రాఖీ ద్వారా ఆడపిల్లల భద్రత, గౌరవం, విద్య, సమానత్వం మరియు సురక్షితమైన భవిష్యత్తు పట్ల సమాజం యొక్క బాధ్యతను చాటిచెప్పే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. కార్యక్రమం యొక్క ప్రధాన సందేశం ఈ రాఖీ బంధం సాక్షిగా ఆడపిల్లల భద్రతకు మన సంతకం, ఆమె గౌరవానికి మన హామీ, ఆమె భవిష్యత్తుకు మన భరోసా. రాఖీ కేవలం సోదర–సోదరీమణుల మధ్య ప్రేమకు ప్రతీక మాత్రమే కాకుండా, ప్రతి ఆడపిల్లను రక్షించాలి, గౌరవించాలి, చదివించాలి, సమాన అవకాశాలు కల్పించాలి అనే సామాజిక బాధ్యతకు ప్రతీకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంతకాల ప్రచారంలో జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, మహిళలు, యువత మరియు ప్రజలు పాల్గొని బాలికల భద్రత మరియు సాధికారతకు తమ మద్దతును సంతకాల ద్వారా తెలియజేశారు. ఆడపిల్లకు రక్షణ కల్పించడం ఒకరి బాధ్యత కాదు సమాజం మొత్తం తీసుకోవాల్సిన బాధ్యత. అనే సందేశంతో ప్రతి ఒక్కరూ బాలికల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ శ్రీ సి. నారాయణ రెడ్డి, ఐ.ఏ.ఎస్. గారు పాల్గొని మాట్లాడుతూ, బాలికలకు సురక్షితమైన మరియు గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.బాలికలకు విద్య, భద్రత, సమాన అవకాశాలు మరియు ఆత్మవిశ్వాసం కల్పించడం ద్వారా మాత్రమే సమాజం సమగ్ర అభివృద్ధి సాధించగలదని తెలిపారు. బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమం యొక్క లక్ష్యాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.చేవెళ్ల శాసన సభ్యులు శ్రీ కాలే యాదయ్య గారు మాట్లాడుతూ, బాలికలు మరియు



పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, విద్య ద్వారా మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్(LB) శ్రీమతి కిరణ్మయి గారు కార్యక్రమంలో పాల్గొని బాలికల రక్షణ, విద్య మరియు సాధికారత కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాఖీ పండుగను ఒక సామాజిక బాధ్యతకు ప్రతీకగా మలచడం ద్వారా బాలికల భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించవచ్చని తెలిపారు.అదనపు కలెక్టర్ (Revenue) శ్రీ చంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ, "బాలికల భద్రత మన బాధ్యత" అని పేర్కొన్నారు. బాలికల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి శాంతి శ్రీ గారు మాట్లాడుతూ, బాలికల భద్రత, గౌరవం మరియు ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలవాలని పిలుపునిచ్చారు. రాఖీ బంధం ద్వారా బాలికల రక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొని కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. బాలికల రక్షణ, విద్య, ఆరోగ్యం, గౌరవం మరియు సమానత్వం కోసం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొని కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. జిల్లా సివిల్ సప్లైస్ అధికారి శ్రీ హరీష్ గారు, AO శ్రీ సునీల్ నాథాని గారు, IDOC సూపరింటెండెంట్ గారు, ట్రెజరీ అధికారి శ్రీ జి. సూర్యనారాయణ గారు, ఇతర ప్రభుత్వ అధికారులు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది,DHEW సిబ్బంది, ICPS సిబ్బంది, కిశోర బాలికలు మరియు Don Bosco Homes పిల్లలు పాల్గొన్నారు.

# పెద్ద షాపూర్‌లో యూనిఫాం స్టిచింగ్ సెంటర్ పరిశీలించిన అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 27:**
శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న యూనిఫాం స్టిచింగ్ సెంటర్‌ను అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా యూనిఫాం కుట్టే విధానం, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, సిబ్బంది పనితీరు తదితర అంశాలను ఆమె పరిశీలించారు.యూనిఫాం స్టిచింగ్ సెంటర్ నిర్వహణ, యూనిఫాం నాణ్యత, సమయానుసారం కుట్టుపని పూర్తి చేసే విధానంపై సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన యూని



ఫాంలను నిర్ణీత సమయంలో అందించే లా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, సంబంధిత అధికారులు, సిబ్బంది , ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపికలకు విద్యార్థులు హాజరుకావాలి

**మునుగోడు,ఆగస్టు 27(వెలుతురు):**
మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) క్రీడా ఎంపికలను సెప్టెంబరు 3న నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మునుగోడు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో ఈ ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు.మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థు లు ఎంపికల్లో పాల్గొనేందుకు సెప్టెంబ రు 3న ఉదయం 9 గంటలకు పాఠశా లకు చేరుకుని రిపోర్టు చేయా లని సూచించారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ విభాగా ల్లో ప్రతిభ ఆధారంగా క్రీడాకారులను ఎంపిక



చేయనున్నట్లు తెలిపారు. మండల స్థాయి ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తదుపరి స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని చెప్పారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థులను ఎంపి కలకు పంపించి క్రీడా ప్రతిభను వెలికితీయాలని సూచించారు.

# ఆరుట్ల పెద్దమ్మ గంగమ్మ దేవాలయం వద్ద బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి గారి సహకారంతో 1లక్ష రూపాయల ఖర్చుతో బోరు మోటర్ ఏర్పాటు



- **బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపిన పెద్దమ్మ గంగమ్మ దేవాలయం కమిటీ సభ్యులు**

**మంచాల వెలుతురు ఆగస్టు 27:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని గంగమ్మ పెద్దమ్మ తల్లి గుడికమిటీ సభ్యులు బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి దేవాలయ అభివృద్ధి కోసం వారిని సహాయం కోరగా తాను వెంటనే స్పందించి1,00,000లక్ష రూపాయలు పైగా ఖ ర్చుతో కూడిన బోరు మోటర్ ను ఏర్పాటు.చేయించారు పెద్దమ్మగంగమ్మ తల్లి దేవాలయకమిటీ సభ్యులు బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి ఆరుట్ల గ్రామం పెద్దమ్మగంగమ్మ తల్లి దే వాలయం వద్దకు ఆహ్వానించి శాలువతో ఘనంగా సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన పెద్దమ్మగంగమ్మ దేవాలయం కమిటీ అధ్యక్షుడు గుడిమల్ల బుచ్చయ్యముదిరాజ్ కోశాధికారి నుకం కృష్ణ ముదిరాజ్ సందర్భంగా పెద్దమ్మగంగమ్మ దేవాలయ కమిటీ సభ్యులు ఉపసర్పంచ్ నూ కం విజయ్ కుమార్ రాజుముదిరాజ్ వార్డుసభ్యులు బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు పున్నం రా ము గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో శేఖర్ నాగేష్ స్వామి మల్లేష్ తులసి రాజు బి అర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు నం దకుమార్ మంగ ఐలేష్ గోపాల్ శ్రీ నివాస్ రెడ్డి బాల్ రాజ్ సాయి శ్రీకాంత్ శ్రావణ్ నరేష్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 22-ఏ నిషేధిత జాబితా నుంచి కాలనీల భూములను తొలగించాలి

- **వివాదం పరిష్కారమైనా రిజిస్ట్రేషన్లు, అనుమతులు నిలిచిపోయాయి: జనసేన నేత ప్రేమకుమార్**

**కూకట్ పల్లి ఆగస్టు 27 వెలుతురు:**
హైదర్‌నగర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 145లో ఉన్న 90 ఎకరాలు, సర్వే నంబర్ 163లోని 14.26 ఎకరాల భూములను భూభారతి పోర్టల్‌లోని 22–ఏ నిషేధిత ఆస్తుల జాబితా నుంచి తొలగించాలని జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సర్వే నంబర్ల పరిధిలోని వసంత్‌నగర్ కాలనీ, ఎన్ఆర్ఎస్ఏ కాలనీ తదితర కాలనీలకు చెందిన భూములు నిషేధిత ఆస్తుల జాబితాలో ఉండటంతో ఆయా ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్లు, భవన నిర్మాణ అనుమతులు, ఇతర ఆస్తి లావాదేవీలు నిలిచిపోయాయని ఆయన తెలిపారు. దీంతో ఏళ్లుగా ఆస్తులు కలిగి ఉన్న నిజమైన యజమానులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ప్రేమ్ కుమార్ ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఈ భూములకు సంబంధించిన వివాదం చాలా కాలం క్రితమే పరిష్కారమైందని, న్యాయపరంగా ప్రైవేట్ వ్యక్తుల హక్కులు ఖరారయ్యాయని తెలిపారు. గతంలో ప్రభుత్వం కూడా ప్రైవేట్ వ్యక్తుల హక్కులను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు మ్యూటేషన్ చేయాలని సూచిస్తూ 2004లో మెమో నంబర్ 28908/JAI/2004-1తో పాటు 2006, 2008లోనూ మెమోలు జారీ అయ్యాయని తెలిపారు. 2005లో మ్యూటేషన్ ఆర్డర్ (B/7869/2001) కూడా జారీ అయినట్లు వివరించారు. అదేవిధంగా 2006–2009 మధ్య ఈ భూములకు యు ఎల్ సి క్రమబద్ధీకరణ జరిగినట్లు తెలిపారు. 1987, 1989లో హుడా నుంచి లేఅవుట్ అనుమతులు, అనంతరం జిహెచ్ఎంసి నుంచి ఎల్ఆర్ఎస్, భవన నిర్మాణ అనుమతులు పొందినట్లు పేర్కొన్నారు. 2004 నుంచి ఇటీవల వరకు ఈ భూములకు సంబంధించి కొనుగోళ్లు, అమ్మకాలు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగాయని అన్నారు. ఇలాంటి నేపథ్యం ఉన్న భూములను ఇటీవల మళ్లీ నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చడం వల్ల వివాదం లేని ఆస్తుల యజమానులు, నిజమైన కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రేమకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత రికార్డులను సమగ్రంగా





పరిశీలించి, సర్వే నంబర్లు 145, 163 పరిధిలోని భూములను 22–ఏ నిషేధిత జాబితా నుంచి తక్షణమే తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తి హక్కులకు భంగం కలిగేలా సమస్య కొనసాగితే జనసేన పార్టీ ప్రజల తరఫున నిలబడి, నిషేధిత జాబితా సమస్య పరిష్కారం కోసం ప్రజా ఉద్యమం చేపడుతుందని ప్రేమకుమార్ హెచ్చరించారు.

# అధికారులు ప్రజలను ఇబ్బంది పెట్టకుండా సర్ ప్రక్రియ నిర్వహించాలి..

- **అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాలి: మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు..**

**కూకట్ పల్లి వెలుతురు ఆగస్టు 27:**
సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను అనవసరంగా ఇబ్బందులకు గురి చేయకుండా, వారి వివరాల్లో ఉన్న లోపాలను సరిదిద్దుకునేందుకు పూర్తి అవకాశం కల్పించాలని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు కోరారు. ఈ మేరకు అసిస్టెంట్ ఎలక్టోరల్ రిటర్నింగ్ ఆఫీసర్ (AERO) వహీద్ అలీని ఆయన విజ్ఞప్తి చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని బాగ్ అమీర్ వార్డు కార్యాలయంలో సర్ ప్రక్రియలో భాగంగా వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరం రంగారావు మాట్లాడుతూ గత నెలలో సర్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫారాలను



సేకరించినట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం చిన్నచిన్న అంశాలకు సైతం ప్రజలకు నోటీసులు జారీ చేసి, సర్ ప్రక్రియ పేరుతో వార్డు కార్యాలయాలకు పిలిపిం చడం వల్ల వారు భయాందోళనకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా, వారి వివరాల్లో ఉన్న లోపాలను సరి చేసుకునేందుకు తగిన సమయం, అవకాశం కల్పించాలని కోరారు. అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడం అధికారుల బాధ్యత అని రంగారావు స్పష్టం చేశారు. అవసరమైన సందర్భాల్లో అధికారులు క్షేత్రస్థాయి లోనే ప్రజల వద్దకు వెళ్లి వివరాలను పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సర్ ప్రక్రియ పారదర్శకంగా, ప్రజలకు అనుకూలంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, బీఎల్ఏలు ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, బాబు, రవీందర్ పాల్గొన్నారు.

## పనకబండ గ్రామంలో SIR కార్యక్రమంపై గ్రామ సభ

**మోత్కూర్, ఆగస్టు 27,వెలుతురు :**

మోత్కూర్ మండలం పనక బండ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఈరోజు SIR (స్పెషల్ ఇంటెసివ్ రివిజన్ ) కార్యక్రమంపై గ్రామ సభ నిర్వహించారు.ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు సవరణ ప్రక్రియలో భాగంగా, గత కొద్ది రోజులుగా ఓటరు ఫారాలు స్వీకరించడం జరిగింది. కొంతమంది ఫారాలు తిరిగి సమర్పించకపోవడం, చిరునామా తప్పుగా నమోదు కావడం, తండ్రి పేరు మారడం వంటి వివరాల్లో పొరపాట్లు ఉన్నట్లు గుర్తించడం జరిగింది.ఈ వివరాలను అర్హతను బట్టి ఫారం –6 ద్వారా సరిచేసుకోవచ్చని, అలాగే కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి కూడా ఫారం –6 ఉపయోగపడుతుందని అధికారులు గ్రామ సభలో వివరించారు.కావున అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటరు వివరాలను పరిశీలించుకొని, అవసరమైన సవరణలు లేదా కొత్త ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరుతున్నాము.ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, బి .ఎల్. ఓ లు, బి. ఎల్. ఏ లు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 27:**

కమిటీ సమావేశం అనంతరం పెరిగిన ధరలపై మోడీ దిష్టిబొమ్మ దగ్ధం. కార్యక్రమంలో

వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు జల్లెల్ల పెంటయ్య డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి వ్యవసాయ కూలీలు సామాన్య ప్రజలపై భారంగా మారిందని వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు జల్లెల పెంటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. చక్కెర ధరలు సగటు 65 పైగా వంట నూనె, పప్పులు, బియ్యం, పిండి, చక్కెర, కూరగాయలు, ఉల్లిపాయలు వంటి నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుండటంతో మధ్యతరగతి, పేద కుటుంబాల స్థితిగతులు పూర్తిగా దెబ్బతింటోందని అన్నారు. ప్రజలపై భారాన్ని మోపే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలి. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వ నిల్వలను ఉపయోగించాలని, మార్కెట్‌లో కృత్రిమ కొరతను అరికట్టాలని, పేదలకు సబ్సిడీతో నిత్యావసర వస్తువులు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే వంటగ్యాస్ ధరలను అందుబాటులోకి తీసుకురావాలని, పెట్రోల్–డీజిల్ ధరల భారాన్ని తగ్గించాలని, సరసమైన ధరలకు సరుకులు



అందేలా చర్యలు తీసుకోవాలని పెరిగిన ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో వ్యవసాయ కూలీలను ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షు. కార్యదర్శులు కందుల హనుమంతు, ఎడ్ల ధనమ్మ,పిట్టల పద్మ, చెన్ని స్వామి అనంతరం సుభాష్ సెంటర్లో పెరిగిన ధరలకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ కార్యక్రమంలో నరసింహచారి.గొర నాగిటి ఉపేందర్ తాళ్ల పెళ్లి జితేందర్, కొమ్ము నరేష్ పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ సిఐ ముత్తు యాదవ్ పైన విధించిన సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలి

- బూడిద మల్లికార్జున్ యాదవ్ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు

**నల్లగొండ వెలుతురు ఆగస్టు 27:**



రాజకీయ ఒత్తిళ్ల కారణంగా జూబ్లీహిల్స్ సిఐ ముత్తు యాదవ్ ను సస్పెండ్ చేయడం సరికాదని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్ యాదవ్ అన్నారు ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యం చేసిన ఆరోపణలను ఆధారంగా బీసీ వర్గానికి చెందిన పోలీసు అధికారిని టార్గెట్ చేయడం మంచి పద్ధతి కాదు అని అన్నారు. ఈ ఘటనపై ఉన్నత అధికారులు విచారణ జరిపి సిఐ ముత్తు యాదవ్ పైన సస్పెన్షన్ ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ. అదేవిధంగా రాబోయే రోజుల్లో బిసి అధికారుల పైన అనుచితంగా వ్యవహరిస్తుంటే బిసి విద్యార్థి సంఘం ఉరుకోపోము అని అన్నారు..

## బంగారుగడ్డ ఏరియా మహిళా ఫెడరేషన్ కమిటీ ఎన్నిక

**చౌటుప్పల్ వెలుతురు ఆగస్టు 27:**

చౌటుప్పల్ పొరపాలిక బంగారు గడ్డ ఏరియా మహిళా సంఘాల ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. నూతన కమిటీని ఎందుకున్నారు. అధ్యక్షురాలిగా పందిరి పారిజాత, ఉపాధ్యక్షురాలుగా రఫీ ఆ సుల్తానా, కార్యదర్శిగా బి. గాయత్రి, సహాయ కార్యదర్శిగా ఏ. ప్రసన్న, కోశాధికారిగా బి విజయలక్ష్మి ఎన్నికయ్యారు. రిసోర్స్ పర్సన్ ( ఆర్ పి)గా ఉడుగు రాజేశ్వరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి మెప్మా జిల్లా మేనేజర్ రమేష్, సూపరింటెంట్ సత్యనారాయణ, పురపాలిక మెప్మా ఇన్చార్జి అంజయ్య హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన ఆర్పి రాజేశ్వరికి ఎన్నిక పత్రాన్ని అందజేశారు.



## కోమ్మాయిగూడెం గ్రామ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

- సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి.

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 27:**



కోమ్మాయిగూడెం గ్రామ ప్రజలకు, మండల ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు నా ఇంటి ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు కోమ్మాయి గూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి

## పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 27:**

గురువారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మండలం సాతంరాయి గ్రామంలోని MPPS సాతంరాయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, మౌలిక వసతులు, తరగతి గదుల నిర్వహణ, తాగునీరు, పారిశుధ్యం తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రగతి, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, ప్రీ–స్కూల్ విద్య, కేంద్రం నిర్వహణ, పిల్లల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందించడంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా నిర్వహించాలని సూచించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించిన సందర్భం గా రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, పారిశుధ్యం, మౌలిక వసతులను పరిశీలించారు. ప్రజలకు వైద్య సేవలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల



ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు



## రామన్నపేట మండలం ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**జి .సతీష్**

**ఎస్సై రామన్నపేట**

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 27:**




మండల ప్రజలకు వివిధ గ్రామల ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు నా ఇంటి ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు.

ఇట్లు. జి. సతీష్

ఎస్సై రామన్నపేట

## ఆడపిల్లలను వేధిస్తే కఠిన చర్యలు రామన్నపేట ఎస్ఐ. గోపతి సతీష్


- ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో రాఖీ పండగ

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 27:**



ఆడపిల్లలను వేధింపులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రామన్నపేట ఎస్ఐ గోపతి సతీష్ హెచ్చరించారు. విద్యార్థినులు, యువతులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుం డా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. రాఖీ పండుగ సందర్భం గా ఎస్ఎఫ్ఐ రామన్నపేట మండల కమిటీ ఆధ్వ ర్యంలో ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని కోరుతూ రామన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ. గోపతి సతీష్‌తో పాటు పోలీసు సిబ్బం దికి రాఖీలు కట్టి రక్షణ కోరారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోపతి సతీష్ మాట్లాడుతూ, మహిళలు, ఆడపిల్లల భద్రతకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఆడపిల్లలను ఎవరైనా వేధిం చినా, అసభ్యంగా ప్రవర్తించినా, సోషల్ మీడియా ద్వారా ఇబ్బందులకు గురిచేసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు చేయడానికి భయపడాల్సిన అవసరం లేదని, బాధితు లకు పోలీసులు అండగా ఉంటారని పేర్కొన్నారు. మహిళలు, విద్యార్థినుల భద్రతకు భంగం కలిగించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విద్యార్థినులు కూడా అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియాను బాధ్యతగా వినియోగించాలని ఎస్ఐ సూచించారు. రాఖీ పండుగ సందర్భంగా ఆడపిల్లల రక్షణ కోసం ఎస్ఎఫ్ఐ చేపట్టిన కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, జిల్లా కమిటి సభ్యురాలు పెద్ది అక్షిత,మండల నాయకులు మహేష్, శ్రావ్య, అనూష, పల్లవి, మానస, నవదీప్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ మున్సిపాలిటీ 11, 12వ వార్డులల్లో ఎస్ఐఆర్ సవరణపై అవగాహన



**మోత్కూర్, ఆగష్టు 27,వెలుతురు :**

మున్సిపాలిటీ పరిధిలోని 11, 12వ వార్డుల్లో ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా సవరణపై వార్డు సభ నిర్వహించారు. వార్డు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న, 12వ వార్డు కౌన్సిలర్ మెంట రమణ నగేష్ పాల్గొని ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న 12వ వార్డు కౌన్సిలర్ మెంట రమణ నగేష్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పేరు, చిరునామా, ఇతర వివరాలను పరిశీలించుకోవాలని, తప్పులు ఉంటే సవరణ చేసుకోవాలని ఓటర్లకు నోటీసు అందినంత మాత్రాన ఓటు హక్కు కోల్పోయినట్లు కాదని స్పష్టం చేశారు. నోటీసులో పేర్కొన్న అంశాలపై ఏవైనా సందేహాలు, సమస్యలు ఉంటే అవసరమైన ఆధారాలతో సంబంధిత అధికారుల దృష్టికి, తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి మందుల సురేష్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షాకీరుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు మొరిగాల వెంకన్న, మొరిగాల శ్రీను, కూరెళ్ల రమేష్, ఉప్పల రమేష్, బీజేపీ నాయకులు అన్నెపు సత్యనారాయణ, ఓటర్లు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రావణ పౌర్ణమి వేడుకలు



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రావణ పౌర్ణమి, రక్షాబంధన్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మార్కండేయ ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించిన అనంతరం పద్మశాలి భవన్‌లో సంఘం అధ్యక్షుడు గడ్డం జనార్దన్ పద్మశాలీయుల వ్యాఘ్ర పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సంఘం కార్యవర్గ సభ్యులు, కులబాంధవులు పద్మశాలీయుల గీతాన్ని ఆలపించారు.మందిర ప్రాంగణంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య హోమం నిర్వహించి యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం చేపట్టారు. పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం మార్కం దేశ్వర ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగించారు. మార్కండేశ్వర మందిరం నుంచి ప్రారంభ మైన పల్లకి శోభాయాత్ర హనుమాన్ మందిరం, నాగులకట్ట, పాండురంగస్వామి మందిరం, గడి వీధిలోని వెంకటేశ్వర మందిరం మీదుగా తిరిగి మార్కండేశ్వర మందిరానికి చేరుకుంది. భజనలతో శోభాయాత్ర భక్తిశ్రద్ధల మధ్య సాగింది. పద్మశాలీయుల ఐక్యత, సమష్టి కృషితో వేడుకలు విజయవంతంగా ముగిశాయి. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పద్మ రమేశ్, కోశాధికారి రంగా అరుణ్‌తో పాటు ఎన్నం రఘు, బిజ్జ నిజానంద్, భీమనపల్లి సుభాష్, దోమల పండరి, అర్జున్ బండారి, పెండం జగదీశ్వర్, పెంటయ్య, రాములు, నీలి రాజేష్ , పద్మశాలి యువజన సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూడల సంపత్ గౌడ్ మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ సంతాపం



**హుస్నాబాద్ వెలుతురు ఆగస్టు 27:**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ మాజీ సర్పంచ్ దూడల సంపత్ గౌడ్ ఆకస్మికంగా మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సంపత్ గౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీకి, నియోజకవర్గానికి తీరని లోటని మంత్రి పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.దూడల సంపత్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ విషాద సమయంలో సంపత్ గౌడ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.సంపత్ గౌడ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించేందుకు పార్టీ శ్రేణులు అండగా నిలవాలని మంత్రి సూచించారు.

# సజ్జాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. దంపతులు మృతి

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**
సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం సజ్జాపూర్ వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పీచేర్యాగడి–సజ్జాపూర్ రోడ్డులోని చెరువు సమీపంలో ఆటోను డీసీఎం వాహనం ఢీకొట్టడంతో దంపతులు మృతి చెందారు.కోహీర్ మండలం బడంపేటకు చెందిన రాచయ్య(40), తన భార్య పద్మమ్మ(35)తో కలిసి ఆటోలో వికారాబాద్ జిల్లా బంటారం వైపు వెళ్తున్నారు. సజ్జాపూర్ వద్దకు చేరుకోగానే వేగంగా వచ్చిన డీసీఎం వాహనం ఆటోను ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు డీసీఎం అదుపుతప్పి ఆటోపైనే పడింది. దీంతో ఆటో నడుపుతున్న రాచయ్య, వెనుక కూర్చున్న పద్మమ్మ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.సమాచారం అందుకున్న కోహీర్ పోలీసులు ఘటనా



స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. దంపతుల మృతితో బడంపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# దిడ్గిలో ఎస్ఐఆర్‌పై గ్రామసభ

- **ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించిన జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి. నరసింహారెడ్డి...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం దిడ్గి గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఓటరు జాబితాలో పేర్లు, వివరాల్లో తప్పులు ఉన్నట్లు గుర్తించిన వారికి నోటీసులు జారీ చేసే ప్రక్రియను అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి. నరసింహారెడ్డి పాల్గొని, గ్రామస్థులకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.నోటీసులు అందుకున్న ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం సూచించిన 11 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకదాన్ని సమర్పించడం ద్వారా తమ ఓటు హక్కును నిర్ధారించుకోవచ్చని వివరించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు, సవరణలు అవసరమైతే సంబంధిత పత్రాలతో అధికారులను సంప్రదించాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే గ్రామస్థులు బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), గ్రామ పంచాయతీ అధికారులు (జీపీఓ), పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలని పి. నరసింహారెడ్డి కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి



పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో ఇమామ్ పటేల్, సర్పంచ్ జగదాంబ సోమశేఖర్, డిప్యూటీ సర్పంచ్ సురేష్ కుమార్, సంబంధిత అధికారులు, బీఎల్ఓలు, బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు), గ్రామస్థులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు కరువు.. రోగుల పడిగాపులు

- **రెండు గంటలుగా వైద్యుల కోసం ఎదురుచూపులు...**
- **పోస్టుమార్టాలకు సైతం అందుబాటులో లేని వైద్యులు...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యుల కొరత, అధికారుల అందుబాటులో లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్‌తో పాటు సూపరింటెండెంట్, ఆర్ఎంవో అందుబాటులో లేకపోవడంతో అత్యవసర వైద్యం కోసం వచ్చిన రోగులు సుమారు రెండు గంటలపాటు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది.అదే సమయంలో సజ్జాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించేందుకు సైతం వైద్యులు అందుబాటులో లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. పోస్టుమార్టం కోసం మృతదేహాలను ఆసుపత్రికి తీసుకువచ్చినప్పటికీ వైద్యులు అందుబాటులో లేక కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో చికిత్స కోసం వచ్చిన కొంతమంది రోగులకు బయట ప్రైవేట్ ఆసుపత్రి వైద్యుడి ద్వారా వైద్యం అందించాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు సమాచారం. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేక రోగులు గంటల తరబడి నిరీక్షించాల్సి రావడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కీలక వైద్యాధికారులు, డ్యూటీ వైద్యులు అందుబాటులో లేకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయాల్లోనూ వైద్యులు అందుబాటులో లేకపోతే ప్రభుత్వ



ఆసుపత్రిని ఆశ్రయించే పేద ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఆసుపత్రిలో వైద్యుల అందుబాటుపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పర్యవేక్షణ పెంచాలని ప్రజలు కోరుతున్నారు.



# క్రీడలతో ఆరోగ్యకరమైన, క్రమశిక్షణతో కూడిన సమాజ నిర్మాణం

- **యువత క్రీడా రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**
- **మేరా యువ భారత్ ఆధ్వర్యంలో 'ఖేలో ఇండియా సంవాద్ – ఖేల్ కీ బాత్ పీఎం కే సాత్' కార్యక్రమం**

**రంగారెడ్డి జిల్లా, వెలుతురు ఆగస్టు 27:**
జాతీయ క్రీడా దినోత్సవం–2026 సందర్భంగా కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన మేరా యువ భారత్ (MY Bharat) ఆధ్వర్యంలో 'ఖేలో ఇండియా సంవాద్ – ఖేల్ కీ బాత్ పీఎం కే సాత్' కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లాలోని సింబయాసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ (SIBM)లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ పార్లమెంటరీ నియోజకవర్గ గౌరవ ఎంపీ శ్రీమతి డీకే అరుణ, ఒలింపిక్ పతక విజేత, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి శ్రీమతి పీవీ సింధు, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి శ్రీమతి ముస్కాన్ ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.దేశవ్యాప్తంగా MY Bharat ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించా రు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 'ఫిట్ ఇండియా', క్రమశిక్షణతో కూడిన క్రీడా దేశ నిర్మాణం, యువత ఆకాంక్షలను దేశ అభివృద్ధి ప్రయాణంలో కేంద్రంగా నిలపాలనే దార్శనికతకు అనుగుణంగా కార్యక్రమం కొనసాగింది.ముందుగా యువత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి వర్చువల్ ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం ఖేలో ఇండియా సంవాద్, యువ సంవాద్ కార్యక్రమాలు నిర్వహిం చారు. దేశంలో క్రీడా వ్యవస్థలో వస్తున్న మార్పులు, క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడా ప్రతిభను వెలికితీయడం, భవిష్యత్ అంతర్జాతీయ క్రీడా పోటీలకు సన్నద్ధత, వికసిత్ భారత్ @2047 లక్ష్య సాధనలో యువత పాత్ర అంశాలపై యువతతో చర్చలు జరిగాయి.

### క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదలను పెంపొందిస్తాయి: పీవీ సింధు

ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు యువతతో ముచ్చటిస్తూ తన క్రీడా ప్రయాణంలోని అనుభవాలను పంచుకున్నారు. క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని, ఫిట్‌నెస్, క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ముందుకు సాగాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా వ్యక్తిగతంగా, జాతీయ స్థాయిలో మంచి ఫలితాలను సాధించవచ్చని యువతకు స్ఫూర్తినిచ్చారు.

### క్రీడా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీ డీకే అరుణ

శ్రీమతి డీకే అరుణ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువత, క్రీడల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. క్రీడా రంగంలో కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న విస్తృత అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన, చురుకైన జీవన విధానాన్ని అలవర్చుకుని ఫిట్ ఇండియా – వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

### MY Bharat పోర్టల్‌లో యువత నమోదు చేసుకోవాలి

MY Bharat డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి స్నేహల్ జ్ఞానేశ్వర్ బసుత్కర్ మాట్లాడుతూ యువత MY Bharat పోర్టల్‌లో నమోదు చేసుకుని స్వచ్ఛంద సేవ, అనుభవాత్మక అభ్యాసం, నాయకత్వం, దేశ నిర్మాణానికి సంబంధించిన వివిధ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే Viksit Bharat Young Leaders Dialogue (VBYLD) 2027 Quizలో యువత అధిక సంఖ్యలో పాల్గొని తమ ఆలోచనలు, అభిప్రాయాలను పంచుకోవాలని, వికసిత్ భారత్ @2047 నిర్మాణంలో క్రియాశీల భాగస్వాములుగా మారాలని పిలుపునిచ్చారు.బ్యాడ్మింటన్ క్రీడాకారిణి ముస్కాన్ ఖాన్ కూడా యువతతో ముచ్చటించి, క్రీడా రంగంలో తమ లక్ష్యాలను సాధించేందుకు అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు.

### 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్' ప్రతిజ్ఞ

కార్యక్రమంలో ముఖ్యమైన భాగంగా 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్' ప్రతిజ్ఞను పాల్గొన్న యువతతో చేయించారు. ఆరోగ్యకరమైన, మాదకద్రవ్య రహిత జీవన విధానాన్ని ప్రోత్సహిస్తూ,



మాదకద్రవ్య రహిత క్యాంపస్‌లు, సమాజాలు, దేశ నిర్మాణానికి కృషి చేస్తామని యువత ప్రతిజ్ఞ చేశారు. క్రీడలు, ఫిట్‌నెస్, సానుకూలమైన యువత భాగస్వామ్యం ద్వారా మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టవచ్చనే సందేశాన్ని ఈ కార్యక్రమం అందించింది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు SIBM బృందం, MY Bharat బృందాలు సమన్వయంతో కృషి చేశాయి. కార్యక్రమం విజయవంతమైన నిర్వహణలో శ్రీ డి. శ్రీశైలం, శ్రీమతి డి. గ్రీష్మ, శ్రీమతి పి. కృతీ కీలకంగా పనిచేశారు.యువ సంవాద్ సందర్భంగా యువత తమ ఆలోచనలు, ఆశయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్రీడాస్ఫూర్తి, యువ నాయకత్వం, నషా ముక్త్ భారత్, ఫిట్ ఇండియా, వికసిత్ భారత్ @2047 లక్ష్యాల పట్ల యువతలో మరింత అవగాహన, ఉత్సాహం పెంపొందింది.



# మొగుడంపల్లిలో పేకాట రాయుళ్ల అరెస్ట్

- **రూ.86,840 నగదు, మూడు మొబైల్ ఫోన్లు, మూడు బైక్‌లు స్వాధీనం**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు చిరాగపల్లి ఎస్ఐ వినయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల దాడిలో పేకాటకు వినియోగిస్తున్న రూ.86,840 నగదుతో పాటు మూడు మొబైల్ ఫోన్లు, మూడు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టారు.పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వినయ్ కుమార్ హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

# పేరు సవరణ నోటీసులపై ఆందోళన వద్దు

- **అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా చర్యలు...**
- **లచ్చనాయక్ తండా గ్రామ సర్పంచ్ ప్రేమ్ సింగ్ రాథోడ్....**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**
సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా లచ్చనాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం ప్రత్యేక ఎస్ఐఆర్ గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ ప్రేమ్ సింగ్ రాథోడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో ఎన్నికల అధికారులు జారీ చేసిన పేరు సవరణ నోటీసులపై ఓటర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రేమ్ సింగ్ రాథోడ్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నుంచి పేరు సవరణకు సంబంధించి నోటీసులు అందుకున్న ఓటర్లు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. నోటీసుల్లో సూచించిన విధంగా అవసరమైన ధ్రువపత్రాలను సంబంధిత అధికారులకు సమర్పిస్తే ఓటర్ల జాబితాలో పేర్లను సరిచేసే అవకాశం ఉంటుందని తెలిపారు.పంచాయతీ పరిధిలో అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదే సమయంలో మరణించిన ఓటర్ల పేర్లు, డూప్లికేట్ ఓటర్లు, ఒకే వ్యక్తికి రెండు చోట్ల నమోదైన డబుల్ ఎంట్రీలను గుర్తించి తొలగించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడైన యువతీ యువకుడి పేరును ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని సంబంధిత అధికారులను కోరారు.



ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని సర్పంచ్ సూచించారు. పేరు సవరణ నోటీసులు అందుకున్న వారు అవసరమైన పత్రాలతో సంబంధిత బీఎల్ఓలను సంప్రదించాలని తెలిపారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, జీపీ సిబ్బంది, బీఎల్ఏలు, వార్డు సభ్యులు, తండావాసులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధికి జర్నలిస్టులే కీలకం

- **తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా**
- **రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి**

**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 27 :**
సంగారెడ్డి జిల్లా :– నారాయణఖేడ్ నియోజకవర్గం లో సమాజ అభివృద్ధికి జర్నలిస్టుల పాత్రని కీలకమని తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని కార్తికేయ రెస్టారెంట్ లో ఏర్పాటుచేసిన టిడబ్ల్యూజేహెచ్ 143 సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తో కలిసి పాల్గొని మాట్లాడారు.ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పది. రైతుల,విద్యార్థుల,నిరుద్యోగం, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు వంటి అనేక విషయాలను జర్నలిస్టులే వెలుగులోకి తీసుకువస్తారన్నారు. జర్నలిజాన్ని ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం అని అంటారు. ఎందుకంటే ప్రజలకు సరైన సమాచారం అందించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో జర్నలిస్టులు సహాయపడతారన్నారు. కానీ ప్రస్తుతం జర్నలిస్టులు కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని అట్టి సమస్యలు పరిష్కరించడంలో టిడబ్ల్యూజేహెచ్ 143 ఎల్లప్పుడు ముందుంటుందని చెప్పారు. నారాయణఖేడ్ లో ఇండ్ల నిర్మాణ బిల్లులకు సంబంధించి త్వరలోనే ఎంపీ,ఎమ్మెల్యేతో మాట్లాడి జర్నలిస్టులకు బిల్లులు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా



జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విష్ణు వర్దన్ రెడ్డి టీయూడబ్ల్యూజేఉమ్మడి మెదక్ జిల్లా జనరల్ సెక్రటరీ యాదగిరి గౌడ్ టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యుడుశ్రీధర్ గౌడ్,పరుశురామ్,రాము జిల్లా నేతలు, నారాయణఖేడ్ అధ్యక్షులు అమృత్, ఉపాధ్యక్షులు పరమేష్, జనరల్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి, సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

- **నో మ్యాపింగ్, ASD, ఓటర్ల వివరాల సవరణపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 27:**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియలో భాగంగా గురువారం నిర్వహించిన గ్రామ/వార్డు సభల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మున్సిపల్ వార్డులో నిర్వహించిన వార్డు సభలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్, ASD (Absent, Shifted, Duplicate) కేటగిరీలకు సంబంధించిన ఓటర్ల వివరాలను నిశితంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క ఓటరుకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో అర్హత లేని నమోదులను నిబంధనల ప్రకారం సరిచేయాలని సూచించారు. ముఖ్యంగా నో మ్యాపింగ్ కేటగిరీలో ఉన్న ఓటర్లకు సరైన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. 2002 ఓటర్ల జాబితాతో వివరాలు సరిపోలకపోవడం లేదా అవసరమైన వివరాలు సమర్పించ లేకపోవడం వంటి కారణాలతో నో మ్యాపింగ్ కేటగిరీలోకి వచ్చిన అర్హులైన ఓటర్లు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సరైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి . నో మ్యాపింగ్ కేటగిరీలో ఉన్న ఓటర్లు తమ అర్హతను నిరూపించేందుకు ఎన్నికల నిబంధనల ప్రకారం అనుమతించిన ధ్రువపత్రాలను సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ బ్యాంకులు జారీ చేసిన గుర్తింపు లేదా ధృవీకరణ పత్రాలు, ఉద్యోగి/పెన్షన్ గుర్తింపు కార్డులు, పాస్‌పోర్ట్, శాశ్వత నివాస ధృవీకరణ పత్రం, భూమి లేదా ఇంటి కేటాయింపు పత్రాలు, పట్టాదారు పాస్‌బుక్ తదితర అనుమతించిన పత్రాలను అవసరాన్ని బట్టి సమర్పించవచ్చని వివరించారు. సమర్పించే ప్రతి పత్రం స్పష్టంగా ఉండటంతో పాటు సంబంధిత వ్యక్తికి చెందినదై ఉండాలని సూచించారు. ఉద్దేశపూర్వకంగా ఏదైనా పత్రాన్ని అప్‌లోడ్ చేయకుండా, నిబంధనలకు అనుగుణమైన సరైన ధ్రువపత్రాలను మాత్రమే సమర్పించాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే వివరాలు సాఫ్ట్‌వేర్ ఆధారంగా పరిశీలించబడుతున్నందున పత్రాల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

**అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం**

అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా చూడటమే ఎన్నికల ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. అదే సమయంలో అర్హత లేని, మరణించిన, డూప్లికేట్ లేదా వాస్తవంగా ఆ ప్రాంతంలో నివసించని ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి సరిచేయాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి కారణం లేకుండా అర్హత ఉన్న ఓటరు పేరు తొలగించబడదని, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని తెలిపారు. ప్రతి అభ్యర్థనను నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ఫారం–6, ఫారం–7, ఫారం–8 వినియోగంపై అవగాహన కల్పించాలి**

డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో పేరు లేని అర్హులైన వ్యక్తులు ఫారం–6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన వారు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి అర్హత పొందిన వారు కూడా నిబంధనల ప్రకారం ఫారం–6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో ఉన్న పేరును తొలగించాల్సిన పరిస్థితి ఉంటే ఫారం–7 ద్వారా అభ్యంతరం/తొలగింపు కోసం దరఖాస్తు చేయాలని సూచించారు. ముఖ్యంగా మరణించిన వ్యక్తుల పేర్లు లేదా ఒకే వ్యక్తికి సంబంధించిన డూప్లికేట్ నమోదులు గుర్తించినప్పుడు నిబంధనల ప్రకారం ఫారం–7 ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. పేరు, తండ్రి/భర్త పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాల్లో తప్పులు ఉంటే ఫారం–8 ద్వారా సవరణకు దరఖాస్తు చేయాలని స్పష్టం చేశారు. BLOలు స్వయంగా ఓటరు వివరాలను మార్చకుండా, సంబంధిత ఫారం ద్వారా వచ్చిన అభ్యర్థన ఆధారంగానే నిబంధనల ప్రకారం సవరణలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

**పోలింగ్ స్టేషన్/ప్రాంత మార్పులకు సరైన ఫారం వినియోగించాలి**

ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు వేర్వేరు పోలింగ్ స్టేషన్లకు మ్యాప్ అయి ఉన్నా, లేదా ఓటరు వాస్తవంగా నివసిస్తున్న ప్రాంతానికి కాకుండా వేరే పోలింగ్ స్టేషన్‌కు కేటాయించబడి ఉన్నా, సంబంధిత మార్పును నిర్దేశిత ఫారం ద్వారా మాత్రమే చేయాలని కలెక్టర్ సూచించారు. ఓటర్లకు ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నందున, ఈ సదుపాయంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

**2002 ఓటర్ల జాబితా వివరాలను పరిశీలించుకోవాలి**

నో మ్యాపింగ్ కేటగిరీలో ఉన్న వ్యక్తులు ముందుగా 2002 ఓటర్ల జాబితాలో తమ పేరు లేదా కుటుంబ సభ్యుల వివరాలు ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. 2002లో తాము ఓటరుగా లేకపోతే, నిబంధనల ప్రకారం తల్లిదండ్రులు లేదా సంబంధిత కుటుంబ సభ్యుల ఓటరు వివరాలను అందుబాటులో ఉన్న చోట సమర్పించాలని తెలిపారు. మొబైల్ ఫోన్ ద్వారా కూడా సంబంధిత అధికారిక ఆన్‌లైన్ సేవల్లోకి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించుకునే అవకాశం ఉన్నందున, స్మార్ట్‌ఫోన్ వినియోగించే వారు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసరమైన సందర్భాల్లో అధికారిక ఎన్నికల సిబ్బంది, BLOలు, EROలు ప్రజలకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

**డ్రాఫ్ట్ ఓటర్ల జాబితానే సవరణకు కీలక అవకాశం**

ప్రస్తుతం అందుబాటులో ఉన్న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రతి ఓటరు తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. గతంలో ఉన్న ఓటర్ల జాబితాలోని వివరాలను ప్రస్తుత డ్రాఫ్ట్ జాబితాతో సరిపోల్చుకుని పేరు, వయస్సు, చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలు తదితర అంశాల్లో ఏమైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత ఫారం ద్వారా సవరణకు దరఖాస్తు చేయాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా లభించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి అభ్యర్థనను అధికారులు నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడం, అర్హత లేని నమోదులను నిబంధనల ప్రకారం తొలగించడం, ఓటర్ల జాబితాను ఖచ్చితమైనదిగా, పారదర్శకంగా రూపొందించడం లక్ష్యంగా అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.




**రాజకీయ పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలు**

వార్డు సభ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, నో మ్యాపింగ్, ASD కేటగిరీలకు సంబంధించిన అంశాలపై తమ అభిప్రాయాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నో మ్యాపింగ్ కేటగిరీలో ఉన్న అర్హులైన ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించడంతో పాటు, వారు సమర్పించే దరఖాస్తులు, ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించి న్యాయం చేయాలని ప్రతినిధులు సూచించారు. ఓటర్ల వివరాల్లో తప్పులు, చిరునామా మార్పులు, పోలింగ్ స్టేషన్ మ్యాపింగ్‌కు సంబంధించిన సమస్యలను కూడా పారదర్శకంగా పరిష్కరించాలని వారు కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు వెల్లడించిన అభిప్రాయాలు, సూచనలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పరిశీలించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వార్డు సభలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, బాలాపూర్ తహశీల్దార్ ఇందిరా దేవి, బీఎల్ఓలు, బీఎల్ఏలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి...

- **టీజీవో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామారావు, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి**

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 27:**

పి ఆర్ సి ప్రకటించాలని , కరువు భత్యం బకాయిలు మంజూరి చేయాలని, నూతన ఆరోగ్య భీమా పథకం సమర్థవంతంగా అమలు చేయాలని మరియు ఇతర పెండింగ్ డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఈ రోజు తెలంగాణ ఉద్యోగుల , ఉపాధ్యాయుల , పెన్షనర్ ల జాయింట్ యాక్షన్ కమిటి పిలుపు మేరకు ఇందిరా పార్క్ దగ్గర జరిగిన ధర్నా కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినట్లు TGO అధ్యక్షుడు డాక్టర్ రామారావు, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు . ప్రజాప్రభుత్వం గా చెప్పుకుంటున్న ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం , ప్రజలలో భాగమైన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా తాత్సార్యం చెస్తూ ఉద్యోగులను తీవ్ర అశాంతికి గురిచేస్తుందని అయన అన్నారు. ముఖ్యమంత్రి గారి సూచన మేరకు ఉప ముఖ్యమంత్రి గారైన శ్రీ భట్ట విక్రమార్క క్యాబినెట్ సబ్ కమిటీని , శ్రీ నవీన్ మిట్టల్, IAS అధికారుల కమిటీని, మంత్రులను ఎన్నో సార్లు కలిసినా సమస్యల పరిష్కారం కావడం లేదని దీనిపై ఉద్యోగుల రాష్ట్ర ప్రభుత్వం పట్ల తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని అయన అన్నారు . TGEJAC ఇచ్చిన పిలుపుమేరకు ఇందిరా పార్క్ వద్ద జరిగిన మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేదని, ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం పెండింగులో ఉన్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే భవిష్యత్ లో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను మూటకట్టుకొనే అవకాశం ఉందని ఆయన




హెచ్చరించారు.TGEJAC సెక్రెటరీ జనరల్ శ్రీ ఏలూరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, PRC అమలు, D .A. బకాయిల కొరకు ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినప్పటికీ చలనం లేదని, ఈరోజు జరిగిన ధర్నా ప్రభుత్వానికి ఒక గట్టి హెచ్చరిక అని , ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను ఒప్పుకోకుంటే , భవిష్యత్తులో తాము తమ పోరాటాన్ని ఉదృతం చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో నూతనకంటి వెంకట్, శాంతి శ్రీ, సైదమ్మ, అనిత, రాకేష్, మహేశ్వరి, మసూద్ ఆలీ, నరేందర్, రోజా, శ్రీనివాస్, మహేష్ మరియు జెఏసి భాగస్వామ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# "ఇక హామీలు కాదు.. కాలపరిమితితో పరిష్కారం కావాలి": బి. రవి ప్రకాష్

**మేడ్చల్ వెలుతురు ఆగస్టు 27:**

ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల చిరకాల సమస్యలను ఇకనైనా పరిష్కరించాల్సిందేనని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (TGEJAC) ఆధ్వర్యంలో గురువారం మెడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్ (IDOC), అంతాయిపల్లిలో మహాధర్నా నిర్వహించారు. TGEJAC చైర్మన్ శ్రీ బి. రవి ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఉద్యోగులు, అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఆవేదనను ప్రభుత్వానికి గట్టిగా వినిపించారు.ఏళ్ల తరబడి పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమస్యలపై ప్రభుత్వం ఇక హామీలతో కాలయాపన చేయకుండా కాలపరిమితితో కూడిన కార్యాచరణను ప్రకటించాలని ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆర్థిక భద్రత, సేవా పరిస్థితులు, పెన్షనరీ ప్రయోజనాలు, ఆరోగ్య పరిరక్షణకు నేరుగా సంబంధించిన సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల వేలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "మా సమస్యలు కొత్తవి కావు.. ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నాం. ఇక నిరీక్షించే పరిస్థితి లేదు" అంటూ ఉద్యోగులు నినదించారు.TGEJAC ప్రధానంగా 2వ పే రివిజన్ కమిషన్ (2nd PRC)ను తక్షణమే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలు (DA) వెంటనే విడుదల చేయాలని, సుమారు రూ.10,000 కోట్ల మేర పెండింగ్ బిల్లులను ప్రతి నెల కనీసం రూ.2,000 కోట్ల చొప్పున చెల్లించాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (CPS)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (OPS)ను పునరుద్ధరించాలని, నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకం (NEHS)ను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేసింది. ఇవి కేవలం ఉద్యోగ సంఘాల డిమాండ్లు కాదని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు మరియు వారి కుటుంబాల ఆర్థిక భద్రత, భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశాలని నాయకులు స్పష్టం చేశారు.మహాధర్నా అనంతరం ఉద్యోగులు,



సంఘాల ప్రతినిధులు IDOC ప్రాంగణంలో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం IDOC పోర్టికో వద్ద సమావేశమయ్యారు. ఉద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రి స్థాయిలో తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతూ మెడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ మను చౌదరి, IASకు వినతిపత్రం సమర్పించారు. పెండింగ్ సమస్యలను సమగ్రంగా పరిశీలించి, వినతిపత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు సంబంధిత ఉన్నతాధికారులకు సిఫారసులతో పంపించి, అనుకూల చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో TGEJAC సెక్రటరీ జనరల్ వినోద్, అదనపు సెక్రటరీ జనరల్ సదానందం గౌడ్, రాష్ట్ర కో–చైర్మన్ రాజగంగారెడ్డి, రాష్ట్ర వైస్ చైర్మన్లు బి. వెంకటేశ్వర్లు, చ. ఆనంద్ రెడ్డి, విట్టల్, మదన్ రెడ్డి, రాజు, శ్రీధర్, రాష్ట్ర కో–చైర్మన్లు జయసింహారెడ్డి, రామ్ రెడ్డి, TGEJAC కో–చైర్మన్ భారత్కుమార్, కార్తిక్, అక్షయ్ లింగాల, ఉమ, వై. రామేశ్వర్ గౌడ్, అలాగే GHM అధ్యక్షుడు, PRTUTS జనరల్ సెక్రటరీ మరియు STU జనరల్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా TGEJAC నాయకులు ప్రభుత్వానికి ఉద్యోగుల సహనాన్ని ఇక పరీక్షించవద్దు. న్యాయమైన డిమాండ్లపై మరింత ఆలస్యం చేయకుండా కాలపరిమితిని నిర్ణయించి పరిష్కార ప్రక్రియ ప్రారంభించాలి. లేకపోతే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఐక్యంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తారు అని స్పష్టం చేశారు.

# నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ పై సర్వే, స్క్రీనింగ్ లక్ష్యాలను, ఫాలోఅపును నిరంతరం చేయాలి






- **హైదరాబాద్ డిఎంహెచ్ఓ డా. పుట్ల శ్రీనివాస్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**

గురువారం రోజున హైదరాబాద్ DMHO కార్యాలయంలో లాలాపేట్, సీతాఫల్‌మండి, అంబర్‌పేట్ మరియు గోల్కొండ క్లస్టర్లకు చెందిన UPHC మరియు BDK మెడికల్ ఆఫీసర్లతో హైదరాబాద్ DMHO డా. పుట్ల శ్రీనివాస్ అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు.

**ఈ సందర్భంగా హైదరాబాద్ DMHO క్రింది అంశాలపై సమీక్షించారు**

**1. మాతా శిశు సంరక్షణ**

**2. HPV వ్యాక్సినేషన్**

**3. నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ పై స్క్రీనింగ్ , ఫాలో అప్ నిరంతరం చేయాలి.**

**4. క్యాన్సర్ పోర్టల్ ఎంట్రీలు**

**5. TB సంబంధిత కార్యక్రమాలు**

**6. కీటక జనిత వ్యాధులు**

సమీక్ష సమావేశం ఉద్దేశించి మాట్లాడుతూ

హైదరాబాద్ జిల్లాలోని అందరూ ANMలు 30 సంవత్సరాల వయస్సు పైబడిన జనాభాకు రోజుకు కనీసం 60 NCD స్క్రీనింగ్‌లు నిర్వహించాలి. తద్వారా హైదరాబాద్ జిల్లాలో మొత్తం NCD స్క్రీనింగ్ లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి అవసరమైన పురోగతిని సాధించాలి అని సూచించారు.

**1. అందరూ మెడికల్ ఆఫీసర్లు (UPHC & BDK) ANMలు గుర్తించిన కేసులను తప్పనిసరిగా పరీక్షించి, అవసరమైన వారిని చికిత్సలోకి తీసుకురావాలి అని సూచించారు.**

**2. మాతా ,శిశు సంరక్షణ కు సంబంధించిన అన్ని సూచికలను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి అని సూచించారు.**

**3. HIV మరియు Syphilis ద్వారా తల్లి నుండి బిడ్డకు సంక్రమణను (Elimination of Vertical Transmission) నిర్మూలించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.**

ఈ సమీక్ష సమావేశానికి డా. మురళీధర్, అదనపు DMHO (A&L), డా.అనిత, అదనపు జిల్లా వైద్యాధికారి,డా. ఆశ్రిత రెడ్డి, PO–NCD మరియు సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్ హాజరయ్యారు.

# ఘనంగా ఉమ్మడి హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు


**హయత్‌నగర్ వెలుతురు ఆగస్టు 27:**

ఉమ్మడి హయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, భారతీయ జనతా పార్టీ నాయకులు కళ్లెం నవజీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. హయత్‌నగర్ డివిజన్ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని నాయకులు, కార్యకర్తలు కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన కొనసాగుతున్నారని పేర్కొన్నారు. నవజీవన్ రెడ్డి భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో మరింతగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అభిమానులు, కార్యకర్తల ఆత్మీయ అభినందనల మధ్య జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాలతో జరిగాయి.



# సంగిశెట్టి బాబు మృతి

**నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**



**రామన్నపేట వెలుతురు ఆగస్టు 27:**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగిశెట్టి బాబు మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి పార్థివ దేహా నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను ఓదా ర్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోట్ రమేష్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండి. జమీరుద్దీన్ జెల్లా వెంకటేష్ వనం చంద్రశేఖర్ ఎండి. అక్రమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనారు.

## కళ్లెం నవజీవన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన: మజ్దూర్ ఆర్టీసీ కాలనీ వాసులు

**హయత్ నగర్ వెలుతురు ఆగస్టు 27:**



హయత్ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నవజీవన్ రెడ్డిని శాలువాతో సత్కరించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కాలనీ జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ రమేష్ రుద్రలతో పాటు కాలనీ సభ్యులు నర్సింగ్, జంగయ్య, మూర్తి, శ్రీను, రాజా, అనిల్ పాల్గొని నవజీవన్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వేడుకల్లో కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు మునిగ మొగిలికి పార్టీ జెండా కప్పి ఘన నివాళులర్పించిన డీసీసీ

- **పార్టీ కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివి — డీసీసీ అధ్యక్షురాలు, AMC చైర్మన్ గంట, మండల అధ్యక్షులు సమ్మిగౌడ్**

**కేసముద్రం వెలుతురు ఆగస్టు 27:**
కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ మునిగ మొగిలి గారు నిన్న సాయంత్రం 5:30 గంటలకు స్వర్గస్తులయ్యారు★. మునిగ మొగిలి గారు కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి విశేష సేవలందించారు.ఆయన మృతి విషయం కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ గారు డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి ఉమా మురళి నాయక్ గారి దృష్టికి తీసుకెళ్లడంతో, వెంటనే కాట్రపల్లి గ్రామానికి చేరుకున్న ఆమె అంతిమ క్రియల్లో పాల్గొన్నారు. తాను మరణించిన అనంతరం కూడా కాంగ్రెస్ పార్టీ జెండాతోనే తనకు అంతిమ వీడ్కోలు పలకాలని మునిగ మొగిలి గారు కోరుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన చివరి కోరికను గౌరవిస్తూ ఉమా మురళి నాయక్ గారు కాంగ్రెస్ పార్టీ కండువాను పార్థివదేహంపై కప్పి ఘన నివాళులర్పించారు.ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ.. "మునిగ మొగిలి గారు కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో సేవలందించారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలు, కృషి ఎప్పటికీ మరువలేనివి. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి, కాట్రపల్లి గ్రామానికి తీరని లోటు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని అన్నారు...అనంతరం మృతుని కుటుంబ సభ్యులు భార్య వెంకటమ్మ, కుమారుడు హరీష్, కుమార్తెలు సలీమా, అలీమాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, ఆర్టీఐ మెంబర్ రావుల మురళి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి, కౌన్సిలర్



వీరేష్ యాదవ్, కట్ట ప్రభాకర్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.అలాగే కాట్రపల్లి సర్పంచ్ ఎదురుబోయిన సూరయ్య, ఉపసర్పంచ్ చాగంటి యాదగిరి, గ్రామ కమిటీ అధ్యక్షులు జల్లే యాకాంబరం, ఉపాధ్యక్షులు పుట్ట ప్రభాకర్,కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ నాయక్ వార్డు సభ్యులు జల్లే మహేష్, కే. కృష్ణవేణి, కే. కలమ్మ, పుట్ట ధనమ్మ, సీనియర్ నాయకులు సిరికొండ మల్లయ్య, బారా శ్రీనివాస్, అడప రవీందర్, సోలాపురం సంజీవరెడ్డి, బేతు సత్యం, లాల్ సింగ్, బోడ నరేష్, బావుసింగ్, చంద్రయ్య, బొంత సంపత్, శివ, నరేష్ తదితరులు పాల్గొని మునిగ మొగిలి కి ఘన నివాళులర్పించారు.



# సంకు సుగుణమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్

**కేసముద్రం వెలుతురు ఆగస్టు 27:**
కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ సంకు వెంకటాద్రి రెడ్డి గారి సతీమణి సంకు సుగుణమ్మ గారు గుండె పోటుతో మృతి చెందాగా . విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ గారు డీసీసీ అధ్యక్షురా లు భుక్య ఉమా మురళి నాయక్ గారికి సమాచారం అందించడంతో, ఆమె ఉప్పరపల్లి గ్రామానికి చేరుకున్నారు.ఈ డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ గారు, ఏఎంసీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలివేరు సమ్మయ్య గౌడ్ గారు తదితర ముఖ్య నాయకులు సుగుణమ్మ గారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నమస్క రించి ఘన నివాళులర్పించారు.. అనంతరం భర్త Rtd టీచర్ వెంకటాద్రి సర్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలి కుటుంబా నికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, PACS వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు బండారు దయాకర్, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,దన్నసరి మాజీ సర్పంచ్ బానోత్ వెంకన్న,12వ వార్డు కౌన్సిలర్ వీరేష్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు తండా



సంపత్, జెనిగల అనిల్ కుమార్ పాల్గొన్నారు.



# మద్దెలమ్మ అమ్మవారి బోనాల ఉత్సవం

**చౌటుప్పల్ వెలుతురు ఆగస్టు 27:**
శ్రీ మద్దెలమ్మ దేవాలయం పదవ వార్షిక బోనాల మహోత్సవం చౌటుప్పల మున్సిపాలిటీలోని మణికంఠ నగర్ లో అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. గురువారం రోజున ఉదయం శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం నుండి అమ్మవారికి మహిళలు బోనాలతో బొడ్రాయి చుట్టూ తిరిగి రామాలయం పురవీధుల గుండా వెళ్లి శ్రీ శ్రీ మద్దెలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మద్దెలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవాన్ని పురస్కరించుకొని సాయంత్రం చౌటుప్పల కర్చీరు వద్ద శ్రీ శ్రీ మద్దెలమ్మ మాత నాట్య కళామండలి వారి సౌజన్యంతో సారంగధర యక్షగానం ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ శాశ్వత వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి, బడుగు లక్ష్మయ్య, బడుగు జయప్రకాష్, గోశిక అంజయ్య, వనం రాజు, చిక్క నరహరి, గోశిక కరుణాకర్, పెద్ది కృష్ణ, కందగట్ల ఆనంద్, పిల్లలమర్రి యాదగిరి, కర్నాటి శ్రీనివాసులు, కడవేరు శంకరయ్య, గోశిక పాండు, శాంతి శ్రీ,



కోడి వనిత, బడుగు పావని, గడ్డం పద్మశ్రీ, గోశిక సత్యనారాయణ, బడుగు శ్రీరాములు, గోశిక రవి, గజం బృహ మహర్షి, కోడి నరసింహ, పాల్గొనడం జరిగింది.

# సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

**గుండాల, ఆగస్టు 27(వెలుతురు):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో గురువారం సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక ఎస్సై సైదులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై సైదులు మాట్లాడుతూ.. ఇటీవల గ్రామీణ ప్రాంతాలను దొంగలు లక్ష్యంగా చేసుకుని పట్టపగలే దొంగతనాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వివాహాది శుభకార్యాలకు వెళ్లే సమయంలో మహిళలు విలువైన బంగారు ఆభరణాలు ధరించి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.



# నేదునూర్ పాఠశాలలో రక్షా బంధన్ కార్యక్రమం...



**తిమ్మాపూర్ వెలుతురు ఆగస్టు 27:**
తిమ్మాపూర్ మండలం లోని నేదునూర్ జడ్పి పాఠశాల లో గురువారం రక్షా బంధన్ ముందస్తు వేడుకలను నిర్వహించినట్లు హెచ్ ఎం లక్ష్మణ్ రావు తెలిపారు. విద్యార్థి-విద్యార్థునుల్లో ఒకరికొకరు రక్ష అనే భావాన్ని విస్తృత పర్చాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిం చినట్లు తెలిపారు.మొక్కలను కూడా సంరక్షించే బాధ్యతకూడా పెరిగేలా మొక్కలకు కూడా రాఖీలను కట్టించినట్లు, రాఖీ లను సమకూర్చిన బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.ఉపాధ్యాయ బృందం,సిబ్బంది, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహాదేవపురంలో రూ.1 కోటి 20 లక్షల తో
# నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి)ఆగస్టు 27:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 277వ డివిజన్ మహాదేవపురం పరిధిలోని కైసర్ నగర్‌లో సీఎంసీ స్పెషల్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.1 కోటి 20 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు.కైసర్ నగర్‌లోని శివాలయం రోడ్డుతో పాటు పలు ప్రాంతాల్లో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన రహదారుల నిర్మాణం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రతి కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.మహాదేవపురం కాలనీ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.20 కోట్ల నిధులు మంజూరు చేయించిన కొలన్ హన్మంత్ రెడ్డి గారికి కాలనీ వాసులు, వెల్ఫేర్ సొసైటీ




సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవ్ రెడ్డి, స్టేట్ మహిళా వైస్ ప్రెసిడెంట్ అంజలి యాదవ్, మేడ్చల్-మల్కాజ్‌గిరి ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, మైనారిటీ నాయకులు షఫీ, సుల్తాన్ మీర్జా, దేవేందర్ నగర్ అధ్యక్షులు అపజల్ భాయ్, వాలి భాయ్, ఫారూఖ్ ఖాన్, అజీమ్ భాయ్, మునావర్ భాయ్, ఝాఫర్, ఇమ్రాన్, అసిఫ్, మహేందర్, గంగాధర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు, కాలనీ వాసులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాల భారతిలో బోనాలు, వరలక్ష్మి వ్రతం

**చౌటుప్పల్ వెలుతురు ఆగస్టు 27:**
చౌటుప్పల్ లోని విశాల భారతి హై స్కూల్ నందు గురువారం రోజు బోనాల వేడుకలు, వరలక్ష్మి వ్రతం అంగరంగ వైభవంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే పోతురాజులై విన్యా సాలు చేస్తూ అందరినీ ఆకట్టుకునే విధంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన బోనాల మహోత్సవం తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక గా నిలుస్తుందని కొనియాడారు.





వరలక్ష్మి వ్రతం యొక్క విశిష్టత గూర్చి తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ ముత్యం శ్రీనివాస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని దిగ్విజయం చేశారు.

# ట్రినిటీ స్కూల్ లో రక్షాబంధన్

**చౌటుప్పల్ వెలుతురు ఆగస్టు 27:**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్ ఐఐటి జోన్లో గురువారం రోజున రాఖీ పౌర్ణమి సందర్భంగా స్కూల్లో విద్యార్థులు రాఖీ పౌర్ణమి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల గారు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సందర్భంగా విద్యార్థులకు విద్యార్థినిలు రాఖీ కట్టి తమ సోదర భావం తెలిపారని అన్నారు అదేవిధంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి ఇంటి ఆడపడుచు తమ ఇంటి సోదరులకు రాఖీ కట్టి తమ సోదర భావం తెలుపుతారని అలాగే సమాజంలోని ఆడపడుచులందరూ తమ తమ సోదరులకు రాగి కట్టి తమ ప్రేమా అభిమానము చూపుతారని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కేవీపీ కృష్ణారావు , ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.














# రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా టీజీఎస్ఆర్టీసీ విస్తృత ఏర్పాట్లు

- 5,000 ప్రత్యేక బస్సులు ఏర్పాటు - ఆర్టీసీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కాన్ఫరెన్స్
- రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు అందుబాటులో ఉంచాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**



రాఖీ పౌర్ణమి సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీజీఎస్ఆర్టీసీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ప్రయాణికుల రద్దీ, ప్రత్యేక బస్సుల నిర్వహణ, తిరుగు ప్రయాణాల ఏర్పాట్లపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం ఆర్టీసీ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడీలు సిహెచ్.వెంకన్న, ఎం. రాజశేఖర్, అన్ని రీజియన్ల ఆర్ఎంలు, డీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆగస్టు 27 గురువారం నుంచి ఆగస్టు 31 సోమవారం వరకు ప్రయాణికుల సౌకర్యార్థం 5,000 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గత ఏడాది రాఖీ పౌర్ణమి సందర్భంగా 4,760 ప్రత్యేక బస్సులు నడిపామని, ఈ ఏడాది ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనంగా 240 బస్సులను పెంచి మొత్తం 5,000 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అవసరమైన ప్రాంతాల్లో అదనపు బస్సులను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా ఆగస్టు 30 ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆగస్టు 31 సోమవారం వరకు తిరుగు ప్రయాణాల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున అధికారులు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

**అధికారులు ఫీల్డ్‌లోనే ఉండాలి**

పండుగ రద్దీ నేపథ్యంలో ఆర్టీసీ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రధాన బస్‌స్టేషన్లు, రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రద్దీ ఉన్న ప్రాంతాలను ఎప్పటికప్పుడు గుర్తించి, అవసరమైన చోట అదనపు బస్సులను నడపాలని సూచించారు. ప్రయాణికుల రద్దీని నిరంతరం పర్యవేక్షిస్తూ పరిస్థితులకు అనుగుణంగా బస్సులను కేటాయించాలని తెలిపారు.

**బస్‌స్టేషన్లలో మౌలిక సదుపాయాలు**

పండుగ సందర్భంగా బస్‌స్టేషన్లలో ప్రయాణికులకు మంచినీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రయాణికుల అవసరాలను లో ఉంచుకుని పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

**మహిళలకు మహాలక్ష్మి ఉచిత ప్రయాణం యథావిధిగా**

రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళా ప్రయాణికులకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం యథావిధిగా కొనసాగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మహిళా ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా తగినన్ని బస్సులను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.పండుగ రద్దీ సమయంలో ఆర్టీసీ ఉద్యోగులు సమష్టిగా, ఓర్పుతో విధులు నిర్వహిస్తూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి కోరారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను వినియోగించుకుని సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

**ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి**

వరుస సెలవులు, రాఖీ పౌర్ణమి నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తెలిపారు. మహాలక్ష్మి పథకం మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులను నడిపేలా క్షేత్రస్థాయిలో కార్యాచరణ రూపొందించినట్లు వెల్ల డించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన సూచనల మేరకు ఆర్టీసీ అధికా రులు, సిబ్బంది ఫీల్డ్‌లో ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నార ని, రాఖీ పౌర్ణమి, తిరుగు ప్రయాణాల సమయంలో ప్రయాణాలు సాఫీగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎండీ నాగిరెడ్డి తెలిపారు.

# హైదర్‌గూడ డివిజన్, ఉప్పర్‌పల్లి ఓటర్ల జాబితాలో అక్రమాలు సహించేది లేదు: బిజెపి హెచ్చరిక

- దొంగ ఓట్లు, చనిపోయినవారి ఓట్లను తక్షణమే తొలగించాలి
- తగిన చర్యలు తీసుకోకపోతే బిజెపి తరపున భారీ స్థాయిలో 'ఫారం-7' అప్లికేషన్లు ఇస్తాం
- వనపర్తి జిల్లా ఇంచార్జ్ బొక్క బాల్ రెడ్డి

**ఉప్పర్‌పల్లి వెలుతురు ఆగస్టు 27:**

హైదర్‌గూడ డివిజన్ పరిధిలోని ఉప్పర్‌పల్లి కమ్యూనిటీ హాల్‌లో ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన SIR ఫేజ్-2 నోటీసుల అవగాహన సదస్సులో బిజెపి నాయ కు లు పాల్గొని ఎన్నికల అధికారులు, బిఎల్ఓ (BLO )ల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి వనపర్తి జిల్లా ఇంచార్జ్ బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ.. పవి త్రమైన ఓటర్ల జాబితాను దొంగ ఓట్లతో కలుషితం చేయడంపై అధికారులను నిలదీశారు.

**బిజెపి ప్రధాన డిమాండ్లు:**

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు:**

సక్రమంగా నోటీసులు అందించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన పౌరులందరికీ ఖచ్చితంగా ఓటు హక్కు కల్పించాలి.

**దొంగ ఓట్ల తొలగింపు:**

సరైన డోర్ నంబర్ లేని ఓట్లు, వేరే ప్రాంతాలకు వెళ్లిపోయిన (Shifted) వారి ఓట్లు, చనిపోయిన వారి ఓట్లను వెంటనే జాబితా నుండి తొలగించాలి. ఒకే వ్యక్తికి 3-4 చోట్ల ఉన్న ఓట్లను తక్షణమే రద్దు చేయాలి.

**ఫారం-7 ద్వారా పోరాటం:**

అధికారులు స్వచ్ఛందంగా ఈ అక్రమ ఓట్లను తొలగించని పక్షంలో, బిజెపి తరపున మేమే స్వయంగా 'ఫారం-7 దరఖాస్తులను అధికారులకు సమర్పించి ఆ ఓట్లను తొలగించే



వరకు విడిచిపెట్టేది లేదు.

**వన్ నేషన్ - వన్ ఓట్:**

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి 'ఒకే దేశం - ఒకే ఓటు' భావనకు అనుగుణంగా పారదర్శకమైన ఓటర్ల జాబితాను తయారు చేయాలి. రెండో విడత SIR ప్రక్రియ అత్యంత కీలకమైనదని, ఇందులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని బిజెపి నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విట్టల్, శ్రీకాంత్ రెడ్డి, పవన్, నరేందర్, భూపాల్, ప్రవీణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల మహిళా సమాఖ్య కమిటీ ఎన్నిక

**చౌటుప్పల్ వెలుతురు ఆగస్టు 27:**

చౌటుప్పల్ మండల మహిళా సమాఖ్య కు ఎన్నికలు సంఘమిత్ర కార్యాలయంలో గురువారం నిర్వహించటం జరిగింది. ఎలక్షన్ ఆఫీసర్ గా జిల్లా నుండి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డీపీఎం కట్ట వెంకటేశం హాజరయ్యారు, ఎలక్షన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల మహిళా సమాఖ్య ఎలక్షన్స్ ను నిర్వహించుకోవడం జరిగింది. ఇట్టి ఎలక్షన్స్ లో అన్ని సంఘ బంధాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది .సంఘ బంధాల అధ్యక్షుల నుండి మొదటగా కార్యనిర్వాహక కమిటీ(EC ) ఎన్నుకోవడం జరిగింది తదుపరి EC నుండి ఆఫీస్ బేరర్స్ ను ఎన్నుకోవడం జరిగింది.★అధ్య



క్షురాలిగా కొలుకులపల్లి అలివేలు ( కైతాపురం సంఘ బంధం), కార్యదర్శిగా తీగుళ్ల రమణ (చిన్న కొండూరు సంఘ బంధం), కోశాధికారిగా శాగ సుమలత (ఎలగిరి సంఘ బంధం) ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏపీఎం ఊరి పక్క యాదయ్య, సీసీ లు విమల, నరసింహ, కల్పన, అకౌంటెంట్ ఇందిర, ఆపరేటర్ మల్లేశం పాల్గొనడం జరిగింది.

# బైలుర్ యోగీష్ ప్రభు ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిరంలో వైభవంగా శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**

అయోధ్య రామ జన్మ భూమిలో తొలిసారి నిర్వహణ ఛత్రపతి శివాజీ పిఠం అధ్యక్షులు శ్రీ బైలూర్ యోగీష్ ప్రభు ఆధ్వర్యంలో ఇండియన్ వేదిక్ సైంటిస్ట్ గా గుర్తింపు పొందిన బ్రహ్మశ్రీ ఈశ్వర,సుఖేష్ శర్మ,చేతుల మీదుగా ఆగమ శాస్త్ర ప్రకారంగా తెలుగు ఇంటి పద్దతిలో అయోధ్య రామ మందిరం లో తొలిసారి శ్రీ సీతా రామ కళ్యాణం అంగరంగ వైభవోపేతంగా జరిగింది.ఈ కార్యక్రమంలో అయోధ్య మేయర్,గిరీష్ పతి త్రిపాఠి, శంకర్ స్వామి జీ,శ్రీ మణిదీప్ , శ్రీ కలిదిండి విశ్వనాథ్ రాజు తదితర ముఖ్య ప్రముఖులతో పాటు 200 మందికి పైగా భక్తులు పాల్గొనటం జరిగింది.ఈ విశయమై శ్రీ ఛత్రపతి శివాజీ పిఠం అధ్యక్షులు బైలుర్ యోగీష్ ప్రభు గారు మాట్లాడుతూ తెలంగాణాలో బీజేపీ ప్రభుత్వం రావాలి.ఉత్తర ప్రదేశ్ లో యోగి ఆదిత్య నాథ్ మళ్లి సీఎం కావాలి.భారత



దేశంలో రామ రాజ్య స్థాపన జరిగి ధర్మ స్థాపన మళ్ళీ జరగాలి అని లోక కల్యాణార్థం సత్య సంకల్పం చేయడం జరిగింది అని వారి ఆనందాన్ని వ్యక్త వ్యక్తపరచడం జరిగింది...

# నూతనకల్ లో యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం

**నూతనకల్ ఆగస్టు27(వెలుతురు )**

తుంగతుర్తి నియోజకవర్గం నూతనకల్ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా, నియోజకవర్గ, మండల సమీక్ష సమావేశ కార్యక్రమానికి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,తుంగతుర్తి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోరుకొప్పుల నరేష్ గౌడ్ గురువారం ముఖ్య అతిథిలుగా హాజరై యువజన కాంగ్రెస్ చేపట్టవలసిన కార్యక్రమాలకు దిశా నిర్దేశం చేసి,పలు అంశాలపై చర్చించడం జరిగింది. దీనిలో భాగంగా యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీలు, మండల కమిటీలు నాయకులందరికీ భాగస్వామ్యంతో కమిటీలు వేయాలని, యూత్ కాంగ్రెస్ నాయకులకు రాబోయే ఎన్నికల్లో నామినేటెడ్ పదవులలో భాగస్వామ్యం కల్పించాలని వారు కోరారు.అదేవిధంగా గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాలను, కాంగ్రెస్ ప్రజా పాలన గురించి



ప్రజలకు వివరించాలని కోరారు పార్టీకి పనిచేస్తేనే గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రావ్యసుధీర్ రెడ్డి, విజయ భాస్కర్ సూర్యాపేట,కోదాడ ,హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు జావిద్ బేగ్,అజీమ్ , నూతనకల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, వివిధ మండలాల అధ్యక్షులు సమీర్, అనిల్, నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్వాయి కార్తీక్,బోల్క సైదులు యాదవ్,కొరివి గంగయ్య, మరికంటి అశోక్, ఉప్పల మురళి, శ్రీధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**

టీజీఈజేఏసీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఇందిరా పార్క్ వద్ద జరిగిన భారీ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ★శ్రీ మారం జగదీశ్వర్, చైర్మన్, శ్రీ ఎలూరి శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రటరీ, డా. ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్), టీఎన్జీవోస్ జనరల్ సెక్రటరీ★బి శ్యామ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, తమ ఉద్యోగులు మరియు పెన్షనర్ల దీర్ఘకాలిక న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఇప్పటికే ఎన్నోసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని, కానీ ప్రభుత్వం తాత్సారం చేస్తుందని అన్నారు. తమ ప్రధాన డిమాండ్ల గురించి ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా ఎన్నోసార్లు మెమోరండం సమర్పించామని తెలిపారు.తెలంగాణ ఉద్యోగులు అందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామని అన్నారు.

**మన ప్రధాన డిమాండ్లు:**

1. కొత్త పీఆర్సీ అమలు
2. పెండింగ్‌లో ఉన్న 6 డీఏల విడుదల
3. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరణ
4. ఉద్యోగ ఆరోగ్య కార్డుల పూర్తి స్థాయి అమలు
5. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్
6. జీవో నెం. 25 సవరణ, జీవో నెం. 190 అమలు

తక్షణమే చర్యలు తీసుకొని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, పెన్షనర్లు దాదాపు పది వేల మంది హాజరయ్యారు.ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లపై టీజీఈ జేఏసీ హైదరా బాద్ సిటీ చైర్మన్ శ్రీ కట్కూరి శ్రీకాంత్, హైదరాబాద్ జిల్లా చైర్మన్, శ్రీ విక్రమ్, రంగారెడ్డి జిల్లా చైర్మన్




శ్రీ వూటు యశ్వంత్ నాయకత్వం వహించారు.హైదరాబాద్ సిటీ కన్వీనర్ శ్రీ గందూరి వెంకటేష్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ శ్రీ కృష్ణ యాదవ్, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ శ్రీ రామారావ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు .ఈ సందర్భంగా టీజీఈజేఏసీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఎంతోకా లంగా ఎదురు చూస్తు న్న 2వ పీఆర్సీని ఎటువంటి జాప్యం లేకుండా వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సంఘాల నాయకుల కస్తూరి వెంకటేశ్వర్లు. సత్యనారాయణ గౌడ్ సహదేవ్ డాక్టర్ హరికృష్ణ శ్రీరామ్ రెడ్డి వెంకటరమణ ఏమే ఖాదర్ మంజులా రెడ్డి శైలజ ఉమా రెడ్డి వరలక్ష్మి స్వరూప లక్ష్మి . అపరంజిత. అమరేందర్. నరసింహస్వామి. రాజు అవినాష్ విజయ్ మహేష్ గౌడ్. రాజ్ కుమార్ కుతాడి శ్రీనివాస్. డి నరేందర్. కొండల్ రెడ్డి. బాల్రాజ్ రాజు.

ఆశన్న మల్లికార్జున్ రెడ్డి. పూనం పేరయ్య గౌస్ డాక్టర్ జోషి. సత్యనారాయణ దేవేంద రవికుమార్. ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేపాల్ వరదల ప్రభావితుల సహాయార్థం తెలంగాణ ప్రభుత్వ సమన్వయం కొనసాగింపు

**న్యూఢిల్లీ, వెలుతురు ఆగస్టు 27:**

నేపాల్ , పరిసర ప్రాంతాల్లో వరదల కారణంగా నెలకొన్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ, న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ హెల్ప్‌లైన్ మరియు సమన్వయ కేంద్రం, హైదరాబాద్ లోని తెలంగాణ సచివాలయం హెల్ప్‌లైన్‌తో సమన్వయంగా అవసరమైన సహాయక చర్యలను కొనసాగిస్తోంది. హెల్ప్‌లైన్ ప్రారంభించినప్పటి నుంచి కుటుంబ సభ్యులు, ఇతరుల నుంచి సమాచారం , సహాయం కోరుతూ సుమారు 80 నుంచి 100 కాల్స్ అందాయి. అందిన సమాచారాన్ని ప్రాథమికంగా పరిశీలించి, ధృవీకరించిన అనంతరం 20 కేసులను తదుపరి చర్యలు చేపట్టాల్సిన కేసులుగా గుర్తించారు. ఈ కేసులు మొత్తం 23 మందికి సంబంధించినవి. వీరిలో 6 మంది తెలంగాణకు చెందినవారు కాగా, 17 మంది తెలంగాణ మూలాలు కలిగిన ఎన్ఆర్ఐలు.ఈ క్రమంలో, కైలాస మానస సరోవర్ యాత్రకు వెళ్లిన రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక వ్యక్తి సురక్షితంగా ఉన్నట్లు తాజాగా నిర్ధారణ అయింది. ఆయన తన కుటుంబ సభ్యులను కూడా సంప్రదిం చారు.దీంతో, గుర్తించిన 23 మందిలో ఒకరు సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారణ కాగా, మిగిలిన 22 మంది పరిస్థితిపై సంబం ధిత అధికారులతో సమన్వ యం చేస్తూ నిరంతర ఫాలోఅప్ కొనసాగుతోంది.సంబంధిత వ్యక్తుల్లో పలువు రు నేపాల్-టిబెట్ ప్రాంతంలో ప్రయాణిస్తున్నవారు కాగా, మానస సరోవర్ యాత్రకు వెళ్తున్న లేదా తిరిగి వస్తున్న వారు కూడా ఉన్నారు. వారి చివరిగా తెలిసిన ప్రాంతాల్లో రసువా, రసువాగఢి, గ్యిరోంగ్ ప్రాంతాలు ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, తెలంగాణ భవన్ అధికారులు తెలంగాణ సచివాలయం, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ, భారత రాయబార కార్యాలయం మరియు ఇతర సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ, సంబంధిత వ్యక్తుల ఆచూకీ గుర్తించడం, వారి క్షేమ సమాచారాన్ని నిర్ధారించడం మరియు అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు చేపడుతున్నారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ పరిస్థితిని స్వయంగా పర్యవేక్షిస్తూ, అధికారు ల సమన్వయ చర్యలు , ఫాలోఅప్‌ను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.కుటుంబ సభ్యులు, ట్రావెల్ ఆపరేటర్లు ,అధికారిక వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు ధృవీకరిస్తూ, ప్రతి కేసును ప్రాధాన్యతా ప్రాతిపదికన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. అవసరమైన సహాయం అందిం చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిరంతర చర్యలు కొనసాగిస్తోంది.

# విజయవాడలో కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న నేషనల్ బీసీదళ్, తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధ్యక్షులు డి.వి.వి. సత్యనారాయణ

**విజయవాడ వెలుతురు ఆగస్టు 27:**

బుధవారం రోజున ఉదయం విజయవాడలో కనకదుర్గ అమ్మవారిని నేషనల్ బీసీ దళ్, తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు డివివి. సత్యనారాయణ గారు, విఐపి బ్రేక్ లో అమ్మవారిని దర్శించుకుని మెక్కులు చెల్లించి,వేద పండితుల ఆశీర్వచనం తీసుకుని, ఈ సందర్భంగా అమ్మవారిని ప్రార్థిస్తూ తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, అలాగే దేశ, రాష్ట్ర ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో జీవించాలని ,సకాలంలో వర్షాలు కృషి దేశ, రాష్ట్రాలలో ఉన్న రైతులందరూ సుభిక్షంగా ఉండాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో పేద ప్రజలందరికీ ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందించే విధంగా సుపరిపాలనతో ప్రజల అందరికీ సంక్షేమ ఫలాలు అందే విధంగా దేశ ,రాష్ట్ర నాయకులు, అధికారులు అందరూ కూడా మంచి పరిపాలన అందించాలని, అమ్మవారి ప్రార్థించారు మన దేశ ఉన్న ప్రజల అందరి మీద అమ్మవారి సంపూర్ణ అనుగ్రహం ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు...



# ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రతపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

- **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 27:**

హైదరాబాద్ నగరం, ఔటర్ రింగ్ రోడ్డు (ORR) పరిధిలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రధాన కార్యదర్శి ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రతపై విస్తృతంగా సమీక్షించారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ సిగ్నళ్ల నిర్వహణ, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు, అత్యవసర సేవలకు వేగవంతమైన మార్గాల కల్పన తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాలు, జిల్లా కేంద్రాలు, మున్సిపాలిటీలు,



పట్టణ ప్రాంతాలు, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు మున్సిపల్, పోలీస్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఇందుకు సంబంధించిన డీపీఆర్‌ను వీలైనంత త్వరగా సిద్ధం చేయాలని సీఎస్ ఆదేశించారు. నవంబర్, డిసెంబర్ నాటికి అవసరమైన ప్రాంతాల్లో సిగ్నలింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.



### శాఖల మధ్య సమన్వయం

నార్కోటిక్ బ్యూరో, TG-SAFE తరహాలో ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత కోసం TG-TMARS (Traffic Management and Road Safety) పేరుతో ప్రత్యేక, స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సిగ్నలింగ్ వ్యవస్థను ఆధునీకరించడంతో పాటు ఎలక్ట్రానిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత పటిష్టం చేయాలని, గౌరవ సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని సీఎస్ ఆదేశించారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రస్తుతం 429 ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థలు ఉన్నాయని, వీటిలో అధునాతన సిగ్నల్ నియంత్రణ వ్యవస్థలను వినియోగి



స్తున్నట్లు అధికారులు సీఎస్‌కు వివరించారు.ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత ఒకే శాఖకు పరిమితమైన అంశాలు కావని, పోలీస్, రవాణా, రోడ్లు-భవనాలు, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖలు సమన్వ యంతో పనిచేయాల్సిన అవసరం ఉందని సీఎస్ పేర్కొన్నా రు. ప్రతి ప్రాంతానికి సంబంధించిన ట్రాఫిక్ డేటాను సమీకరించి, ఒకే వేదికపై విశ్లేషించేందుకు ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ డేటా ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా, సురక్షితం గా మార్చేందుకు కృత్రిమ మేధస్సు (AI) ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎస్ సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగం కేవలం ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించడానికే పరిమితం కాకుం డా, ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేలా ఉండాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారాలను గుర్తించేం దుకు డేటా ఆధారిత, సాంకేతికత ఆధారిత, ప్రజా ప్రయోజనకరమైన విధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా AI ఆధారిత ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రతకు సంబంధించి అందు బాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అధ్యయ నం చేసి, ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టులను చేపట్టాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టుల ఫలితాల ఆధారంగా వాటిని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయిం చా రు.ఈ సమావేశంలో డీజీపీ సి.వి. ఆనంద్, రవాణా, రోడ్లు-భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బొగ్గు మైనింగ్ లో కలిసి నడుద్దాం

- **కర్ణాటక జెన్కో క్యాప్టివ్ బొగ్గు గనులలో జాయింట్ వెంచరుగా పనిచేయడానికి సింగరేణి సిద్ధం**
- **కర్ణాటక ఇంధన మంత్రికి ప్రతిపాదించిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
- **సానుకూలంగా స్పందించిన కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కె. జె. జార్జ్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బెంగళూరు పర్యటనలో భాగంగా కర్ణాటక ఇంధన శాఖ మంత్రి కె.జె. జార్జ్‌తో గురువారం సమావేశం అయ్యారు . రెండు రాష్ట్రాల మధ్య ఇంధన రంగ పురోగతి, బొగ్గు సరఫరా, బొగ్గు కొనుగోళ్ళ చెల్లింపులు, సాంకేతికత మార్పిడిపై ఈ భేటీలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో కర్ణాటక అడిషనల్ చీఫ్ సెక్రెటరీ గౌరవ్ గుప్తా, సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, కెపిసిఎల్ ఎం.డి రాజేంద్ర చోళన్, కెపిసిఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ నాగరాజు, సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) బి. వెంకన్న, జిఎం శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు. పెరుగుతున్న విద్యుత్తు డిమాండు కు అనుగుణంగా తగినంత బొగ్గును అందించడం కోసం సింగరేణి సంస్థ మరియు కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థలు ఒక జాయింట్ వెంచర్ (సంయుక్త భాగస్వామ్యం) గా కలిసి పని చేద్దామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ కె. జె. జార్జ్ కు ప్రతిపాదన చేశారు. పెరుగుతున్న కర్ణాటక విద్యుత్ అవసరాల నేపథ్యంలో కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛత్తీస్ గఢ్, ఒడిషా రాష్ట్రాల్లో చేపట్టిన క్యాప్టివ్ కోల్ బ్లాక్ లలో బొగ్గు తవ్వకం లో అనుభవం కలిగిన సింగరేణి సంస్థతో ఆ బ్లాకుల్లో మైనింగ్ జరపడానికి ఒక జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి కలిసి ముందుకుపోతే బాగుంటుందని డిప్యూటీ సీఎం ప్రతిపాదించారు. సింగరేణి సంస్థకు బొగ్గు మైనింగ్ లో దాదాపు 137 సంవత్సరాల అనుభవం ఉందని కనుక కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ చేపట్టిన బొగ్గు బ్లాక్ లలో మైనింగ్ జరపగలదని, అలాగే కర్ణాటక రాష్ట్రానికి విద్యుత్ రంగంలో ఉన్న అపార అనుభవాన్ని సింగరేణి సంస్థ కూడా తాను చేపట్టబోయే పవర్ ప్లాంట్ ల నిర్వహణలో వినియోగించుకోవచ్చని, ఈ విధంగా ఇరు రాష్ట్రాల ప్రభుత్వ సంస్థల పరస్పర సహకారంతో అభివృద్ధి విస్తరణ లక్ష్యంగా ఒక జాయింట్ వెంచర్ సంస్థగా సింగరేణి కె.పి.సి.ఎల్ కలిపి ఏర్పడే అవకాశం పై అధ్యయనం చేయాలని సూచించారు. దీనిపై కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ కె. జె. జార్జ్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ కర్ణాటక రాష్ట్రానికి సరఫరా చేస్తున్న బొగ్గు పై కూడా చర్చించారు. కర్ణాటకలో పారిశ్రామిక ప్రగతి కారణంగా విద్యుత్‌కు విపరీతమైన డిమాండ్ పెరుగుతోందని, థర్మల్ పవర్ ప్రాజెక్టుల నిర్వహణకు తెలంగాణ నుంచి బొగ్గును నిరంతరం సరఫరా చేయాలని కర్ణాటక మంత్రి కె.జె. జార్జ్ కోరారు. ఇందుకు తెలంగాణ డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారు. కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ కేటాయింపుల మేరకు బొగ్గు సరఫరా జరిగేలా చూస్తామన్నారు. కర్ణాటక రాష్ట్రానికి సింగరేణి సంస్థ ఏడాదికి బొగ్గు లింకేజీ ద్వారా 10.54 మిలియన్ టన్నుల బొగ్గును సరఫరా చేస్తోందన్నారు.

సింగరేణి సంస్థ ప్రస్తుతం కర్ణాటకలోని ఎర్రమారుస్ థర్మల్ పవర్ ప్లాంట్ కు 5.24 మిలియన్ టన్నుల బొగ్గును పూర్తి లింకేజీ ద్వారా సరఫరా చేస్తుందని, పాక్షిక లింకేజీ తో రాయచూరు లోని థర్మల్ పవర్ ప్లాంట్ కు 3.01 మిలియన్ టన్నుల బొగ్గు, బళ్ళారి యూనిట్-3 థర్మల్ ప్లాంట్ కు 2.29 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా చేస్తున్నామని వివరించారు. రోజుకు కనీసం 4 రేకుల ద్వారా బొగ్గు సరఫరా జరుగుతోందన్నారు.

# నేపాల్ వరదల నేపథ్యంలో తెలంగాణ ప్రజల భద్రతకు ప్రత్యేక చర్యలు

- **న్యూఢిల్లీ లోని తెలంగాణ భవన్, సచివాలయంలో ప్రత్యేక హెల్ప్‌లైన్, కంట్రోల్ రూమ్‌లు**
- **కేంద్ర విదేశాంగ శాఖ, భారత రాయబార కార్యాలయంతో నిరంతర సమన్వయం**
- **చిక్కుకున్న వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దు: మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 27:**

నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదలు, ఫ్లాష్‌ఫ్లడ్స్ నేపథ్యంలో అక్కడ ఉన్న తెలంగాణకు చెందిన పర్యాటకులు, యాత్రికులు, ఇతర పౌరుల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసుల కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు అందించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని ప్రాథమికంగా 23 మంది తెలంగాణ వాసులను గుర్తించినట్లు మంత్రి వెల్లడించారు. గుర్తించిన వారి వివరాలను కేంద్ర విదేశాంగ శాఖకు పంపించడం జరిగిందని తెలిపారు.వారి ప్రస్తుత పరిస్థితి, ఆచూకీ తెలుసుకోవడంతో పాటు అవసరమైన సహాయం అందించేందుకు కేంద్ర విదేశాంగ శాఖ, కాఠ్మాండు భారత రాయబార కార్యాలయం, నేపాల్ అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేస్తోందని తెలిపారు.నేపాల్‌లో నెలకొన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్, కోఆర్డినేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అదే విధంగా హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సాధారణ పరిపాలన శాఖ (NRI విభాగం) ఆధ్వర్యంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, బాధితుల కుటుంబాల నుంచి సమాచారం సేకరించి సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తున్నట్లు వెల్లడించారు. నేపాల్ లో నెలకొన్న పరిస్థితులు, అక్కడ తెలంగాణ వాసులు ఎంతమంది ఉండే అవకాశం ఉంది వంటి అంశాలపై డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులతో గురువారం నాడు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..**

నేపాల్‌లో నెలకొన్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా, సీరియస్‌గా పర్యవేక్షిస్తోంది.

కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు అందించిన సమాచారంతో 23 మంది తెలంగాణ వాసులను ప్రాథమికంగా గుర్తించాం.

గుర్తించిన 23 మంది వివరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపించాం. వారి ఆచూకీ, భద్రతపై కేంద్ర అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తున్నాం.

ఇంకా ఎవరైనా తెలంగాణ వాసులు నేపాల్‌లో చిక్కుకున్నట్లయితే వారి కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వానికి సమాచారం అందించాలి.

బాధితుల పేరు, పాస్‌పోర్ట్ వివరాలు, మొబైల్ నంబర్, నేపాల్‌లో చివరిగా ఉన్న ప్రదేశం, ట్రావెల్/టూర్ ఆపరేటర్ వివరాలు, కుటుంబ సభ్యుల సంప్రదింపు నంబర్లు అందిస్తే సంబంధిత అధికారులతో సమన్వయం చేసి అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

తెలంగాణ భవన్ అధికారులు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ (MEA), కాఠ్మాండు భారత రాయబార కార్యాలయం, నేపాల్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు.

పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తంగా ఉండి, రాష్ట్రానికి చెందిన ప్రతి ఒక్కరి భద్రతకు అవసరమైన సహాయాన్ని అందిస్తుంది.

**తెలంగాణ భవన్ ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు**


**9871999044**
**9949351270**
**9618597969**

**తెలంగాణ సచివాలయం ప్రత్యేక కంట్రోల్ రూమ్**

**నేపాల్‌లో చిక్కుకున్న లేదా ప్రభావితమైన తెలంగాణ ప్రజల కుటుంబ సభ్యులు సమాచారం కోసం కింది అధికారులను సంప్రదించవచ్చు:**


**ఎస్. లక్ష్మీనారాయణ – అసిస్టెంట్ సెక్రటరీ**
**9885371189**
**కె. శ్రీనివాస్ రెడ్డి – సెక్షన్ ఆఫీసర్**
**7997959754**
**ఇ. చిట్టిబాబు – సెక్షన్ ఆఫీసర్**
**9440854433**

నేపాల్‌లో చోటుచేసుకున్న విషాదకర పరిస్థితులపై మంత్రి పొంగులేటి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విపత్తులో చిక్కుకున్న తెలంగాణ ప్రజలకు సాధ్యమైనంత త్వరగా సహాయం అందేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, నేపాల్‌లో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.




# మూడు రోజుల్లో మరో ముప్పు!.. నేపాల్‌కు చైనా అలర్ట్

ఆకస్మిక వరదలు సృష్టించిన విలయంతో నేపాల్‌లో (Nepal floods) అనేక గ్రామాలు నేలమట్టమయ్యాయి. వందలాది మంది ఆచూకీ గల్లంతు కావడంతోపాటు ప్రాణనష్టం కూడా క్రమంగా పెరుగుతోంది. ఇదే సమయంలో నేపాల్, టిబెట్ సరిహద్దులోని భోటే కోషి నదీ ప్రవాహం మొదలయ్యే దగ్గర కొత్తగా ఓ సరస్సు ఏర్పడిందని చైనా అధికారులు వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో అది తెగిపోయే ప్రమాదం ఉందని, దిగువ ప్రాంతాలకు మరో వరద ముప్పు ఉందని హెచ్చరించారు.టిబెట్‌లో ప్రారంభమయ్యే చోచెన్ ఖోలా, పురేపు సాంగ్పో నదులు తరువాత సంగమమై నేపాల్‌లోకి ప్రవహిస్తాయి. ఈ నదులు కలిసే ప్రాంతానికి సమీపంలోనే కొత్తగా ఓ సరస్సు ఏర్పడిందని చైనా అధికారులు గుర్తించారు. గురువారం ఉదయం నాటికి 20లక్షల క్యూబిక్ మీటర్ల నీటితో ఉన్న ఈ సరస్సు ఇప్పటికే పొంగి పొర్లుతోందని, మూడు రోజుల్లో మరో 30లక్షల క్యూ.మీ నీరు చేరే అవకాశం ఉందని అంచనా వేశారు. దీంతో అది తెగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సరస్సును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న చైనా అధికారులు.. గండి పడితే ఎదురయ్యే పరిమాణాలు, అత్యవసర ప్రతిస్పందన చర్యలపై



చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.

### నేపాల్‌లో వరద విధ్వంసం.. ఏరియల్ వ్యూ

ఇందుకు సంబంధించి చైనా నుంచి సమాచారం వచ్చినట్లు నేపాల్ జల విజ్ఞాన, వాతావరణ విభాగం వెల్లడించింది. ఈ విషయాన్ని నేపాల్ విదేశాంగ శాఖకు చైనా ప్రభుత్వం అధికారికంగా తెలియజేసిందని తెలిపింది. భోటేకోషి, త్రిశూలి నదులకు మరోసారి వరద ముప్పు ఉందని, స్థానిక ప్రజలు ఆయా నదుల తీరానికి దూరంగా ఉండాలని హెచ్చరించినట్లు పేర్కొంది. తదుపరి సమాచారం ఇచ్చే వరకు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించింది. వరదల ముప్పు దృష్ట్యా సెర్చ్, రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్న వారితోపాటు ప్రయాణికులు, సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

### 359కి చేరిన మరణాలు..

ఇటీవల వరదల్లో ఇప్పటివరకు 359 మంది ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించామని నేపాల్ పోలీసులు వెల్లడించారు. కేవలం చిత్వాన్ జిల్లాలోనే 132 మృతదేహాలు లభ్యమైనట్లు చెప్పారు.

# ⚠ Be Aware ⚠

## GIG WORKERS, WOMEN, STUDENTS & SENIORS

**READ & SHARE THIS - SAVE LIVES**

### 5 MINORS ASSAULT DRIVER, ASK FOR GANJA, BOOKED ⚠

- Five minors were booked by Basheerabad Police after a ride-hailing app driver was assaulted.
- They demanded Ganja (marijuana) and, when he refused, attacked him.
- Akash, the driver, told police the group surrounded him, blocked his escape and entered the premises with sticks.
- The minors assaulted him, threatened harm to his family and broke his beer bottles.
- Unable to stand the attack, he ran to a nearby room and closed the door.
- The youths chased him and continued attacking him with wooden sticks.
- A case was registered under Sections 106(1) for rash and negligent driving and Section 105 of BNS.
- Audi autorickshaw near Inorbit Mall, Kukatpally, was traced.
- Accused minors were apprehended and booked under relevant sections of the law.

*Source: Chronicle Newspaper, 2021*



### WHAT WE LEARN

- Drug abuse leads to violence and criminal behavior.
- Stay alert. Do not engage in arguments.
- Report incidents immediately.
- Together we can build a safe & drug free community.

### TOLL FREE NUMBERS

| | |
|---|---|
| 112 | All Purpose Emergency |
| 1908 | EAGLE Telangana (Anti Drugs) |
| 14446 | Drug Abuse / Nasha Mukt Abhiyaan |
| 14416 | TeleManas Mental Wellness Helpline |
| 1930 | Cyber Crime Helpline |

### SAFETY STICKERS - STICK & STAY SAFE!

Make Stickers Out Of These For All Organizations & Communities

SAY NO TO DRUGS | STAY ALERT STAY SAFE | REPORT SUSPICIOUS ACTIVITY | TOGETHER FOR A DRUG FREE SOCIETY

TO CONDUCT **DRUG ABUSE AWARENESS PROGRAMS** Contact Ashwin **98491 94366**

**S9 JOB Sharing**

S9 JOB SHARING
Connecting Opportunities, Empowering Communities
www.s9jobsharing.in

**Ashwin Kumar**
UFERWAS team
98491 94366

UFERWAS COMMUNITY
United For Empowerment, Rights, Welfare And Safety

SHARE • STICK • SPREAD AWARENESS • SAVE LIVES — A DRUG FREE COMMUNITY IS A SAFE COMMUNITY ♥

---

**DAY 600**

ONE CITY. ONE DEMAND. ZERO APPROVAL.

# HYDERABAD METRO PHASE-II APPROVE NOW.

METRO IS THE IMMEDIATE NEED. BALANCED DEVELOPMENT IS THE PERMANENT SOLUTION.

- Hyderabad generates over ₹1 LAKH CRORE in taxes every year.
- IT, Pharma, GCC, Aerospace & AI Hub – Global giants choose us.
- Yet we live in permanent traffic gridlock.
- Only world-class mass public transport can solve this.

### HYDERABAD'S REALITY

- Pain today: Madhapur – Gachibowli – Kondapur.
- Tomorrow: Kokapet, Neopolis, Tellapur, Nallagandla, Bachupally, Kompally, Medchal, Patancheru, Shamirpet and the entire ORR growth belt.
- Roads cannot solve this.
- Flyovers cannot solve this.
- Only world-class mass public transport can.

### HYDERABAD METRO PHASE-II

**122.5 KM | ₹38,590 CRORE**

SEVEN CORRIDORS – NON-NEGOTIABLE

| | Corridor | Length |
|---|---|---|
| 1 | Nagole – Airport | 36.7 km |
| 2 | Raidurg – Kokapet | 11.6 km |
| 3 | MGBS – Chandrayangutta | 7.5 km |
| 4 | LB Nagar – Hayathnagar | 13.0 km |
| 5 | Miyapur – Patancheru | 23.0 km |
| 6 | JBS – Medchal | 15.0 km |
| 7 | JBS – Shamirpet | 15.7 km |

THE FULL NETWORK IS ESSENTIAL. PART APPROVAL MEANS PART SOLUTION.

### THE LESSON FROM OUR PAST

- In the 80s, townships like BHEL, Patancheru, ECIL, Dilsukhnagar, Secunderabad were self-sufficient.
- People travelled shorter distances. Life was simpler.
- Post-2000: Concentrated development on the right side of Begumpet – Banjara Hills, Jubilee Hills, Ameerpet, Kukatpally, HITEC City, Gachibowli, Financial District.
- Jobs moved in one direction. People followed. Real estate boomed. Traffic exploded.
- We solved symptoms, not the disease.

### THE STATE HAS DONE ITS DUTY

- ✓ DPRs submitted.
- ✓ Cabinet approval granted.
- ✓ Phase-I taken over.
- ✓ Land and funds committed.

WHAT REMAINS: FINAL CENTRAL APPROVAL AND IRFC REFINANCING.

### INTEGRATED MOBILITY IS THE KEY

- Seamlessly connect Metro, MMTS, buses, railway stations & airports.
- One ticket. One network. One journey.
- Adequate parking at Metro, airports, railway stations & bus stands – and it should be FREE.
- Last-mile connectivity, feeder buses, cycling infrastructure & pedestrian-friendly access.
- Integrate airports: Begumpet (Domestic), Shamshabad (International). Start airports at Warangal & Khammam.

### DISTRIBUTED DEVELOPMENT IS THE SOLUTION

- Stop forcing every job to Cyberabad.
- Create strong economic hubs across Telangana and Andhra Pradesh:
  - Kurnool | Machilipatnam | Kakinada | Nellore | Srikakulam | Chittoor | Bapatla | Warangal | Karimnagar | Vijayawada | Vishakapatnam & more.
- Promote PURA – Providing Urban Amenities in Rural Areas.
- Empower rural entrepreneurship & rural tourism.

**THIS IS NOT A FAVOUR. THIS IS OUR RIGHT.**

- Equal treatment is a constitutional promise.
- Hyderabad's productivity drives India's growth.
- Every hour wasted in traffic is an hour stolen from India.

UNIFORM. EQUITABLE. ACCOUNTABLE. DEVELOPMENT.

### GOVERNANCE & ACCOUNTABILITY MUST IMPROVE

- **TRANSPARENCY**: Publish property tax defaulters list. Publish civic data, project status & land utilisation.
- **ACCOUNTABILITY**: Clear roles for GHMC, HMDA & other agencies. No more citizens caught between departments.
- **CITIZEN FIRST**: Development is not about towers. It is about quality of life for the ordinary citizen.
- **SUSTAINABLE GROWTH**: Protect water, open spaces & environment. Vertical growth must match infrastructure capacity.

### APPROVE METRO PHASE-II.

INTEGRATE OUR TRANSPORT SYSTEMS. | DISTRIBUTE OUR ECONOMIC GROWTH. | STRENGTHEN OUR REGIONAL CITIES. | EMPOWER OUR PEOPLE. BUILD OUR INDIA.

GALLI BOLE PHASE 2 METRO. DELHI BOLO PHASE 2 METRO.

STRONG METRO. STRONG HYDERABAD. STRONG INDIA.

#HyderabadMetro

JOIN THE FIGHT. RAISE THE VOICE. STAND WITH HYDERABAD.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com